# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

బుధవారం 03, డిసెంబర్ 2025 | 16 పేజీలు






ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం పాల్వంచ నుండి ప్రారంభమైంది

ఏ పథకం ప్రారంభించినా ఉమ్మడి జిల్లా నుండే మొదలవుతుంది

పనిచేసే సర్పంచ్ లను ఎన్నుకోండి

మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీ ప్రారంభోత్సవములో సీఎం రేవంత్‌రెడ్డి

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తాం : సీఎం సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

అట్టహాసంగా ఎర్త్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం...

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి..

# కంచుకోట



ఉమ్మడి జిల్లా అభివృద్ధికి మాటిస్తున్నాను






**కొత్తగూడెం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తాను మాటిస్తున్నానని... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి రాష్ట్రంతో పాటు ఉమ్మడి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించి యూనివర్సిటీని జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గత ఎన్నికల్లో ఖమ్మం జిల్లాను సంపూర్ణంగా అశ్వీర్వదించారని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత నాదే అని సీఎం స్పష్టం చేసారు. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కోసం వందలాది ఎకరాల భూమిని రైతులు ఇచ్చారని, కానీ ఉద్యోగాలను మాత్రం ఇతర ప్రాంతాల వారికి ఇవ్వడంతో పాల్వంచలో తెలంగాణ ఉద్యమం పుట్టిందని, ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని పాల్వంచ ప్రాంతమే అని కొనియాడారు.

2వ పేజీలో...

# దుప్పట్లో మిన్నాగులు?



**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో "కొన్ని కీలక అధికార కేంద్రాల" ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరుతున్నది. ఎంత దాకా అంటే తమకు మించిన మోనార్క్‌లు ఎవరూ ఉండరనీ.,ఉండరాదనీ.,తాము దైవాంశ సంభూతులమనీ.,తమ మాటే చెల్లుబాటు కావాలనీ.,లేకపోతే అంతా తారుమారవుతుందని.,అసలామాటకొస్తే "రాజకీయం మా సొంతం.,రాజరికం మా జన్మహక్కు" అన్న స్థాయిలో చాపకింద నీరులా పార్టీ సమగ్రని దెబ్బతీస్తున్నారనే ఆవేదన సగటు కార్యకర్తలో వ్యక్తమవుతున్నది. ఇంతకీ ఇంతగా పేట కాంగ్రెస్ కి వెన్నుపోటు పొడుస్తున్న దెవరు, వారికంత అవసరమేంటి, నిజంగా ఈ పర్యవసానాలు "రథసారధి ఆది కి" ఇబ్బందులు కలిగిస్తాయా.,అసలీ తెరచాటు వెన్నుపోట్లు నిజంగా నిజమా కాదా అనే అంశం ఇప్పుడు చాలా ప్రధానమైంది. లోపల్లోపల ఏం జరుగుతున్నదో మనమెవరం ప్రత్యక్షంగా చూడలేము. మనం




చూసేలా ఏదీ జరగదు. చూస్తున్నామని గ్రహిస్తే వెంటనే ప్లేటు ఫిరాయించేస్తారు. నేరుగా తెలుసుకునే అవకావం చిక్కదు. కాకపోతే పార్టీలోని అత్యంత విశ్వసనీయ వర్గాలు చెప్పే విషయాలను.,పైకి కనిపించే అంశాలతో పోల్చి చూసుకున్నప్పుడు విస్తుపోయే పోకడలు గోచరిస్తున్నాయి. రాజకీయాల్లో ప్రత్యర్ధి పార్టీలతో పాటు.,సొంత పార్టీలతోనూ నాయకులకు విబేధాలు సర్వసాధారణం. ఐతే ఇక్కడ సాగుతున్న తంతు "ప్రమాదకర రాజకీయానికి" శ్రీకారం చుడుతున్నట్లుగా ఉన్నదనే ఆందోళనలు

కాంగ్రెస్‌లో హద్దుమీరుతున్న అధికార కేంద్రాలు

అడుగడుగునా కవ్వింపు చర్యలంటూ అనుమానాలు

స్థానిక ఎన్నికల వేదికగా బయటపడుతున్న కుట్రలు

"ఓనాయకుణ్ణి" తురుఫ్ ముక్కగా వాడుతున్నారా

జారె ప్రతిష్ఠను అడ్డుకోలేరంటూ అభిమానుల సవాళ్ళు

"పేట" నియోజకవర్గంలో కూర్చున్న కొమ్మకే గొడ్డలి వేటు

2వ పేజీలో...

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట

(మొదటి పేజీ తరువాయి..)

అరవై ఏళ్ల ఆకాంక్షను మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు నెరవేర్చారని, అందుకే ఈ యూనివర్సిటీకి దేశంలోనే మొట్టమొదటి సారిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరున నామకరణం చేశామన్నారు.. తెలంగాణ కలను సాకారం చేసిన ఆయనను గత ప్రభుత్వం విస్మరించిందని, చేసిన మేలులను ఆ ప్రభుత్వం మరిచినా తాము మాత్రం మరువబోమని, 2004 2014 వరకు సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపించిన మన్మోహన్ సింగ్ ఒక గొప్ప మేదావి అని, అందుకే ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి ఈ పేరు పెట్టుకున్నామన్నారు. గత పదేళ్లలో ఉమ్మడి జిల్లాలోని సాగునీటి రంగం నిరక్ష్యాన్లికి గురైందని, బీటలు బారిన నేలలో నీళ్లు పారిస్తామని, సీతారామా ప్రాజెక్టును పూర్తి చేసి ఈ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. గత పదేళ్లలో అన్ని రంగాలు నిరక్ష్యాన్లికి గురయ్యాయని, రైతుల కళ్లలో కన్నీళ్లు పారితే కేసీఆర్ కుటుంబంలో కనకవర్షం కురిసిందని ఆరోపించారు.

### ఈ జిల్లా నుంచే ముగ్గురు మంత్రులు ఉన్నారు...

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నారని, వారి వద్దే అన్ని కీలకమైన శాఖలు ఉన్నాయని, వారు తలచుకుంటే ఈ ఉమ్మడి జిల్లాకు జరగనిదంటూ ఏమీ ఉండదని అన్నారు. సంపూర్ణ మెజార్టీ ఇచ్చిన ఈ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, సాగునీటి ప్రాజెక్టులకు, భద్రాద్రి రామాలయం వరకు కొత్త రైల్వే మార్గంతో పాటు జిల్లాలో విమానాశ్రయం, కేటీపీఎస్ లో కొత్త ప్లాంట్ల ఏర్పాటుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. దేశంలో ఉన్న ఆకలి కేకలను చూసి ప్రపంచంతో పోటీ పడాలని దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఎన్నో కలలు ఉన్నారని, ఎడ్యుకేషన్ పాలసీలు, ఇరిగేషన్ ప్రాజెక్టులను తీసుకొచ్చి ఈ దేశముఖ చిత్రాన్నే మార్చారని, ఆయన స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం వైపు ప్రపంచమే చూసేలా ఎడ్యుకేషన్, ఇరిగేషన్ పాలసీలను మరింత అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ భవనాలను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని, ఇది దేశానికే ఒక తలమానికంగా నిలుస్తుందని చెప్పారు. బాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్ వరకు, శ్రీశైలం నుంచి శ్రీరామ్ సాగర్



వరకు నీటి పారుదల ప్రాజెక్టులను జవహర్ లాల్ నెహ్రూ నిర్మించారని తెలిపారు. దేశం మొదటి ప్రధాని స్ఫూర్తితో ఎడ్యుకేషన్, ఇరిగేషన్ తెలంగాణను దేశ పటం మీద మొదటి స్థానంలో నిలుపుతుందని తమ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు.

### ఖమ్మం జిల్లాలో అపారమైన ఖనిజ సంపద

ఖమ్మం జిల్లాలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను గుర్తించి వాటి మీద పరిశోధనలు జరగాలని ఎర్త్ యూనివర్సిటీ కొత్తగూడెంలో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. కొత్తగూడెంకు వైద్య కళాశాల, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం వంటి గొప్ప విద్యాలయాలను ఖమ్మం జిల్లాకు అందించాలని లక్ష్యంతో ముందుకు పోతున్నామని అన్నారు. గోదావరి, కృష్ణ జలాలు ఖమ్మం జిల్లాకు వస్తాయని, ఇక్కడ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతుల పొలాలకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు పెండింగ్ ఉన్న మిగిలిన అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. రాష్ట్ర పాలనకు ఆయువు పట్టు ఖమ్మం జిల్లాలో ఉందని, ఇక్కడ మంత్రులు అనుకుంటే సాధించలేనిది ఏమీ ఉండదని అన్నారు.

ప్రజలకు రేషన్ కార్డు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరలు ఇటువంటి అనేక కార్యక్రమాలను ఖమ్మం జిల్లా నుంచి ప్రారంభించామని అన్నారు. భద్రాద్రి శ్రీ రామ చంద్రుని సాక్షి గా ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారు.

అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ... దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టిన యూనివర్సిటీని ఆయన స్థాయిలోనే ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈరోజు భూమి పూజ చేసుకున్న దేశంలోనే అత్యున్నత యూనివర్సిటీని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా బిల్డింగులు, సకల సౌకర్యాలు పూర్తి చేస్తాం అందుబాటులోకి తీసుకువస్తాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈరోజు కొత్తగూడెంలో భూమి పూజ చేసుకున్న హెల్త్ సైన్స్ యూనివర్సిటీ కార్యక్రమం రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఓ పెద్ద కార్యక్రమం అని అన్నారు. పూర్తిస్థాయి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఈ దేశంలో ఇప్పటివరకు ఎక్కడా లేదని అన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ద్వారా భూమి, భూమి లోపల ఉన్న పొరలు, భూమి లోపల ఉన్న ఖనిజాలు, భూమి చుట్టూ ఉన్న అనేక అంశాల పైన పరిశోధనలు చేయడమే కాకుండా తద్వారా ఈ దేశానికి, ప్రపంచానికి విజ్ఞానాన్ని అందించే అద్భుత కార్యక్రమానికి, అత్యున్నత యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈరోజు భూమి పూజ చేసి పనులు మొదలుపెట్టామని తెలిపారు. యూనివర్సిటీ దేశానికి తలమానికం, అత్యున్నత యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా ఈ దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశంలో వినూత్న విశ్వవిద్యాలయాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కేటాయించి నందుకు ప్రజల తరఫున సీఎంకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం జిల్లాకు గోదావరి జలాలు, విద్యుత్ కేంద్రం రావాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు అదనంగా నిధులు మంజూరు చేశారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెంకు విమానాశ్రయం ఏర్పాటు చేయాలని అన్నారు.

రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఆనాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని, ప్రజలు పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి తమ ఆశీర్వాదాలు అందించాలని అన్నారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజక వర్గంపై ప్రత్యేకమైన ప్రేమతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న, ఎర్త్ యూనివర్సిటీని ఈ ప్రాంతానికి ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, 800 మెగా వాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఇటీవల క్యాబినెట్ ఆమోదం లభించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పుసుపులేటి వీరబాబు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ లు విద్యా చందన, వేణుగోపాల్, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు మువ్వా విజయబాబు, నాగేశ్వరరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, ఆర్డీఓ మధు, ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు, సీనియర్ రాష్ట్ర నాయకుడు, కొత్తగూడెం కమ్మ సేవ సమితి ఆధ్యకుడు బిక్కసాని నాగేశ్వర్ రావు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దుప్పట్లో మిన్నాగులు !?

(మొదటి పేజీ తరువాయి..)

వ్యక్తమవుతున్నాయి.

### కూర్చున్న కొమ్మనే నరుకుతున్నారా

అవును వినబడుతున్న పర్యవసానాలు నిజమే అయితే కనుక.,కూర్చున్న కొమ్మను నరుక్కున్నట్లే. ఇంతకీ ఏమిటా విషయాలు. ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవనే సామెత ఎప్పుడో పాతది. కానీ రాజకీయాల్లో ఇదే పెద్ద తప్పు. ఎన్ని కత్తులైనా ఇమడాల్సిందే. అప్పటికే "ఒరలో" చేరిన ఓ కత్తి.,రెండవ కత్తి ని ఇందులోకి రానీయొద్దంటూ అడ్డుకునే పరిస్థితి పాలిటిక్స్ లో ఉండదు. ఖచ్చితంగా ఉండదు. ఎందుకంటే "పండిట్ జవ్హర్‌లాల్,లాల్‌బహదుర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ,రాజీవ్‌గాంధీ,పివి నరసింహారావు.,ఇలానే జాతీయ స్థాయిలో మరెందరో", అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఇంకెందరో ఉద్దండులు.,తమ తమ పాత్రలను పోషించి "కాలం" చేశారు. ఇక్కడ "కాలం" చేయడమంటే మరణించడమనే సెన్స్ కాదు. ఉన్నన్ని రోజులూ తమకు అందివచ్చిన అదృష్టాన్ని వినియోగించుకుని చేతనైనంత ప్రజా సేవ చేసి, ప్రజల మనసుల్లో స్థిర స్థానాన్ని సాధించుకుని కాలం చూపిన మార్గంలో నడవడమే రాజకీయ నేతల కర్తవ్యం. ఎల్లకాలం నేనే ఉట్టికట్టుకుని ఊరేగుతానంటే ఒప్పదు. నీతర్వాత నీ స్థానంలో మరొకర్ని ప్రకృతి సిద్ధంచేసి ఉంచుతుందనే స్పృహ సగటు మనిషికి అనివార్యం. కేవలం ఇది లేకపోవడం మూలానే రాజకీయాల్లో సమస్యలు, సంక్షోభాలూ వచ్చి నెత్తిన పడతాయి. ఇంత ఉపోద్ఘాతం ఎందుకు చెప్పాల్సి వస్తున్నదంటే.,ఓ వెయ్యేళ్ళపాటు తనదే రాజకీయ పెత్తనమనే "భావదారిద్ర్యం" తో అవస్థలు పడే కొందరు పెద్దల ధోరణి కలుషితం చేస్తున్నట్లు ప్రస్తుత తరం విశ్లేషిస్తున్నది. నేను గొప్పడాడిననే భావన తప్పుకాదు.,నేను మాత్రమే గొప్పవాడిననే అహంకార పూరిత ఆలోచన వల్ల ఎదుటి వ్యక్తుల రాజయోగాన్ని చూసి అసూయపడటం తద్వారా అనారోగ్యాలు కొని తెచ్చుకోవడం జరుగుతున్నది. ఇప్పుడీ సమస్యే ప్రమాదకరమై కూర్చున్నదనే వాదన బలంగా వినిపిస్తున్నది. అందుకనే ఫామ్‌లో ఉన్న వారికి చెక్ పెట్టాలనుకోవడం.,అందుకోసం కొందర్ని బకరాల్లా వాడుకోవాలని చూడటం.,ఇదంతా వృధాప్రయాస అనే వాఖ్యానాలూ ఉన్నాయి. ఇవే నిజమైతే వీళ్ళు కూర్చున్న కొమ్మని వీళ్లే నరుక్కున్నట్లా కాదా. నీడనిస్తున్న చెట్టుకి విషం పెట్టినట్లా కాదా.

### ఎంఎల్ఎ "ఆది" ప్రజాదరణ తిరుగులేనిది

ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఆదినారాయణ ప్రధాన అనుచరగణపు అభిప్రాయాలనూ ఇక్కడ ప్రస్తావించాలి. ఆ ప్రముఖుల పేర్లు అప్రస్తుతం కానీ.,వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.,2009లో అశ్వారావుపేట నియోజకవర్గం ఏర్పడిన తర్వాత వచ్చిన జారె పడుతున్న శ్రమ అందరికీ తెలిసిందేనన్నారు. పార్టీలకతీతంగా నిరంతరం ఆయన అందిస్తున్న విశేష సేవలేమిటో అందరికీ తెలిసినవేనన్నారు. ప్రతీ సామాన్యుడూ నేరుగా ఆయనవద్దకు వెళ్ళి పని చేయించుకుంటున్నారని, గ్రామ గ్రామానా ఆదినారాయణ అంటే ఏమిటో తెలుసునన్నారు. ప్రజాబలం ముందు తెరచాటు రాజకీయాలు నిలవలేవని కూడా వారు పేర్కొన్నారు.

# రామయ్య సేవలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి యొక్క ప్రిన్సిపల్ సెక్రటరీ మాజీ ఐఏఎస్ అధికారి కే. ఎస్. శ్రీనివాసరాజు దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణ వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే దామోదర్ రావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠాన్ని దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాసస్యాన్ని వివరించారు . అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం శ్రీ లక్ష్మీ తాయారు అమ్మవారు సన్నిధిలో కార్యనిర్వహణ అధికారి శాలువాతో సత్కరించి శ్రీ స్వామివారి చిత్రపటం, మహా లడ్డు ప్రసాదం, కళ్యాణ అక్షింతలు అందజేశారు. వేద పండితులు వేదాశీర్వచనం గావించారు. ఆయన వెంట భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.



# పుల్లయ్య గురుస్వామి ఆధ్వర్యం లో అయ్యప్ప స్వాముల నిత్య అన్నదానం





**కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కామేపల్లి లో అయ్య ప్ప స్వాముల నిత్య అన్నదాన కార్యక్రమం నెల రోజులుగా కొనసాగుతుంది. మొంద్రు పుల్లయ్య గురు స్వామి ఆధ్వర్యంలో కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ అరెం రవి సహకా రంతో గత నెల రోజులు గా స్థానిక శిరిడి సాయిబాబా మందిరంలో అన్నదాన కా ర్యక్రమం కొనసాగుతుంది. అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు భారీ సంఖ్యలో ని త్యఅన్నదానం కార్యక్రమంలో పాల్గొంటున్నా రు. అదే విధంగా అయ్యప్ప పూజ కార్యక్ర మాలు కూడా విజయవంతంగా కొనసాగు తున్నాయి. ఇటీవల నిర్వహించిన అయ్య ప్ప మహా పడిపూజ, నగర సంకీర్తన, హోమగుండ ప్రవేశం వంటి కార్యక్రమాలు కూడా ప్రశాంతంగా విజయ వంతంగా సాగాయి. నిత్య అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు అయ్యప్ప దీక్ష స్వాములు మొంద్రు పుల్లయ్య గురుస్వామి, కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ అరెం రవి లకు అయ్య ప్ప సేవా సమితి, అయ్యప్ప దీక్ష స్వాములు, స్థానికులు మంగళ వారం ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు. వారి ప్రత్యేక కృషి, పట్టుదల, సేవా నిరతిని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గురు స్వా ములు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, అయ్యప్ప దీక్ష స్వా ములు, పాల్గొ న్నారు.

# పాత లింగాల పంచాయతీ ఏకగ్రీవం సర్పంచ్ గా కిన్నెర సుజాత



**కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కిన్నెర సుజాత తోపాటు 8 వార్డు స్థానాలను కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా కైవసం చేసు కుంది. తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ముచ్చటగా ఏడవ సారి పంచాయతీని ఏకగ్రీవంగా కైవసం చేసుకొని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచింది. నామినేషన్ల దాఖ లుకు చివరి రోజు మంగళవారం కేవలం ఒక్క సెట్టు మాత్రమే నామినేషన్ పత్రాలు దాఖలు కావడంతో వారి ఎన్నిక లాంఛ నంగా ఏకగ్రీవం అయింది. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ కిన్నెర సుజాత, వార్డు సభ్యులను రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గ్రామస్తుల సమక్షంలో అభినందించారు. పంచాయితీ సమగ్రాభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు , సుపరిపాలనకు కృషి చేయాలని కోరారు . పంచాయతీ పాలకవర్గానికి తాము ఎ ప్పుడూ అండగా ఉంటామని, పంచాయ తీ అభివృద్ధికి ఎనలేని విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఏకగ్రీవ ఎన్నిక కు సహకరించిన గ్రామస్తులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిన్నెర నాగయ్య, చామంతుల విశ్వనాథం, మధ్యాహ్నపు రమేష్, గుడిమెట్ల శేఖర్, సిలివేరు లక్ష్మీనారాయ ణ, సంపత్, బాబర్ తదితరులు పాల్గొన్నా రు.

## లారీ ఢీకొని వస్త్ర వ్యాపారి మృతి....

**ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త**



లారీ ఢీకొని వస్త్ర వ్యాపారి మృతి చెందిన సంఘటన ఏదులాపురం మున్సిపాలిటి పరిధిలోని గుర్రాలపాడు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరా లప్రకారం ఖమ్మం పట్టణం, పంపింగ్ వెల్ రోడ్డుకు చెందిన కూరపాటి వెంకటేశ్వర్లు (66) ద్విచక్రవాహనంపై బట్టల వ్యాపారం చేస్తుంటాడు. ఖమ్మం నుండి వెంకటగిరి క్రాస్ రోడ్డు మీదుగా కోదాడ క్రాస్ రోడ్డు వైపు వెళుతుండగా గుర్రాలపాడు ప్రాంతంలోని గ్రానైట్ ఫ్యాక్టరీల వద్ద వెంకటేశ్వర్లు ద్విచక్రవాహనాన్ని లారీ అతి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు తల లారీ కింద పడటంతో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్ట నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## అర్ధరాత్రి వరకు కొనసాగిన నామినేషన్లు



**కూసుమంచి, డిసెంబర్ 2 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ మంగళవారం ఆఖరు తేదీ కావడంతో అర్ధరాత్రి వరకు కొనసాగినట్టు అధికారులు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు గడువు పూర్తయిన కారణంగా ఆ సమయానికి అందుబాటులో ఉన్న అభ్యర్థుల అధికారులు స్వీకరించారు నామినేషన్లను అధికారులు స్వీకరించారు. కూసుమంచి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో సమయం తీరిన తర్వాత నామినేషన్ కేంద్రంలో సుమారు 50 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు బారులు తీరారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరి నామినేషన్ స్వీకరిస్తామని ఎంపీడీవో తెలిపారు. అభ్యర్థులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదని అధికారులు తెలిపారు.

## వేడెక్కిన ఎన్నికల వాతావరణం

### ఓటర్ల వద్దకు వెళ్లి ప్రసన్నం చేసుకుంటున్న అభ్యర్థులు

### గుర్తులు లేకున్నా ప్రచారం

### మమ్మల్ని కాస్త గుర్తు పెట్టుకోండి..! అంటూ విజ్ఞప్తి..

**..కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

రాజకీయ చైతన్యవంతమైన కామేపల్లి మండలంలో ఎన్నికల వాతావరణం క్రమక్రమంగా వేడెక్కుతుంది. నామినేషన్ల పర్వం ముగియటంతో ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థు లు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. గుర్తులు ఇంకా రానప్పటికీ ప్రచారాన్ని వారు చేపట్టారు. ప్రచారం జోరు సాగుతోంది. గ్రా మాల్లో ఉదయం నుంచే అభ్యర్థులు ఓట ర్ల వద్దకు వెళ్లి ప్రసన్నం చేసుకుంటున్నా రు. ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు వెయ్యా లని అభ్యర్థిస్తున్నారు. గుర్తులు లేకున్నా ప్రచారం నిర్వహిస్తున్నారు. గుర్తులు వచ్చా క చెప్తాం కానీ.. మమ్మల్ని గుర్తుపెట్టుకుని ఆశీర్వదించండిఖీ అంటూ అభ్యర్థిస్తున్నారు దీంతో మండల పరిధిలోని గ్రామాల్లో ఎన్ని కల వాతావరణం వేడెక్కింది.

## నామినేషన్ల ఉపసంహారణ కు పైరవీలు

### పోటీని తగ్గించే ప్రయత్నంలో ప్రధాన పార్టీలు

**కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో మంగళవారం నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో పోటీ దారులు నామినేషన్లు ఉపసంహరించేం దుకు గాను పైరవీలను ప్రారంభించారు. పోటీని తగ్గించే ప్రయత్నంలో ప్రధాన పార్టీ లు ప్రస్తుతం నిమగ్నమయ్యాయి. అన్నా.. తమ్ముడు..అక్క..చెల్లి˘జరఖీ విత్ డ్రా చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈనెల 14న జరిగే ఎన్నికల్లో ఇద్దరం పోటీలో ఉంటే నష్టపోతాం, జర విత్ డ్రా చేసుకో రాదు" అంటూ పోటీదారుల మధ్య బుజ్జ గింపులు, మాటలు గ్రామాల్లో సాధారణ మైంది. దీంతో అనేక చోట్ల విత్ డ్రా లు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## గుర్తింపు పొందిన విద్యాసంస్థల సంఘం అధ్యక్షులుగా ఎర్ర

**కారేపల్లి వార్త డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

డివిజన్ గుర్తింపు పొందిన విద్యాసంస్థల సంఘం అధ్యక్షులుగా యర్రా సాయి ప్రవీణ్ ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ లు పాల్గొని యర్రా సాయి ప్రవీణ్ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గుర్తింపు పొందిన విద్యాసంస్థల అధ్యక్షులు కాంతారావు , సింగరేణి పాఠశాలల కరస్పాండెంట్లు జేమ్స్ చాకో(విద్వాన్ ), మినీ జోజో(మాంటిస్సోరి),

# నేరాలు-దారుణాలు

## ఊట్కూరు పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం

### సర్పంచ్ గా ఈసం హనుమంతరావు

**కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామ పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం అయింది. నామినేషన్ల దాఖలకు చివరి రోజైన మంగళవారం ఒక్కొక్క స్థానానికి ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ఈ పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం కావడం జరిగింది. సర్పంచ్ గా ఈసం హనుమంత రావు (సిపిఐ), ఉప సర్పంచ్ గా కర్నాటి రాజేంద్ర ప్రసాద్(కాంగ్రెస్), 1వ, వార్డు కు సామినేని వెంకటేశ్వర్లు(సిపిఐ), 2వ, వార్డు కు నల్లమోతు సుధాకర్ (బిఆర్ఎస్), 3వ, వార్డుకు ఏట్టి రాములు (సిపిఎం), 4వ, వార్డు కు బొర్రా నాగేంద్రబాబు (బిఆర్ఎ స్), 5వ, వార్డుకు గోగ్గల బుచ్చిరాములు (కాంగ్రెస్), 6వ, వార్డుకు కొలిపాక ఉమా (సిపిఎం), 7వ, వార్డుకు ముక్తి అపర్ణ (కాంగ్రెస్), 8వ, వార్డుకు కర్నాటి రాజేంద్ర ప్రసాద్(కాంగ్రెస్), 9వ, వార్డుకు బొర్రా రజిని (బిఆర్ఎస్), 10వ, వార్డు మెంబర్ గా గుంపెనపల్లి పుష్ప(కాంగ్రెస్) ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. గ్రామ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయా ల కల్పనకు, ఆదర్శవంతమైన పాలన కొరకు గ్రామంలోని రాజకీయ పార్టీలు సమావేశమై సమిష్టిగా ఏకగ్రీవ ఎన్నిక కొరకు కృషి చేయడం జరిగింది. ఏకగ్రీవం గా ఎన్నికైన సర్పంచ్ హనుమంతరావు, ఉప సర్పంచ్ రాజేంద్రప్రసాద్ తో పాటు 10మంది వార్డు సభ్యులకు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్ద లు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల ఏర్పాట్లు పకట్బంధీగా చేపట్టాలి

### ఎన్నికల సిబ్బందికి సబ్ కలెక్టర్ ఆదేశం




**తల్లాడ, డిసెంబర్ 02, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకట్బంధీ చర్యలు చేపట్టాలని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అధికారులను కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఎన్నికల నిబంధనలకు సంబంధించి, పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని



కోరారు. కల్లూరు సబ్ డివిజన్‌లో ఈ నెల 3 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుందని వెల్లడించారు. అలాగే నామినేషన్ కేంద్రానికి నిబంధనల ప్రకారమే ఎన్నికల అధికారి వద్దకు రావాలని కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై ఎంపిడిఓ సురేష్‌బాబుని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట డిఎల్‌పిఓ విజయలక్ష్మి, తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ ఏనుగు సురేష్‌బాబు, తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి. కృష్ణారావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



అరండకల్ మహేష్ (భాగ్యనగర్ ), వాంకుడోత్ కోటేశ్వరరావు( కె.వి )మల్లెల నాగేశ్వరరావు (బ్రిలియంట్), శేషు కూమార్ (సరస్వతి) టిఆర్ఎస్ ఎంప సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రాక సందర్భంగా అక్రమ అరెస్టులు దుర్మార్గం

## -కేచ్చేలా రంగారెడ్డి



**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :**
సీఎం రాక సందర్భంగా అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని సిపిఐ(ఎంఎల్ ) మాసలైన్ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కెచ్చల రంగారెడ్డి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. పాల్వంచలో ఒక అభివృద్ధి పథకం ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ప్రారంభం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం సందర్భంగా సిపిఐఎంఎల్ మాసలైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షంని బూర్గంపాడు పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. ఒక మంచి పని చేస్తున్న సందర్భంగా దుర్మార్గంగా అరెస్టులు చేయడం బాగాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా నాయకురాలు కే.కల్పన,పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ,పిడిఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్,అలాగే జిల్లాలో ఉన్న సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని,వెంటనే విడిచి పెట్టాలని డిమాండ్ చేశారు.

## హరిచంద్ర నాయక్ అభ్యర్థిత్వం ఖరారు

### -గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన అధికారులు



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**
బిజెపి, జనసేన, టిడిపి పార్టీల కూటమి భద్రాచలం సర్పంచ్ అభ్యర్థి హరిచంద్ర నాయక్ పోటీకి మార్గం సుగమం అయ్యింది. నామినేషన్ పత్రాలలో సరైన సమాధానం ఇవ్వలేదన్న సాకుతో ఎన్నికల అధికారి నామినేషన్ తిరస్కరించగా.. అభ్యర్థి హరిచంద్ర నాయక్ సబ్ కలెక్టర్ కు అప్పిలు దాఖలు చేశారు. ఈ అంశంపై విచారణ చేపట్టిన అధికారులు నామినేషన్ పత్రంలో సమాధానాలు సరిగానే ఉన్నాయని గుర్తించి అభ్యర్థిత్వానికి అంగీకరించారు. ఈ తరుణంలో బిజెపి టిడిపి జనసేన పార్టీల నాయకులు ఆనందం ఆకాశాన్నంటీంది.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

### -రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి..

### -ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలి

### -జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్

### -తూకం విధానం, గన్నీ సంచుల లభ్యతపై ఆరా..

**కాటారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
కాటారం మండలంలోని కొత్తపల్లి, చింతకాని, రేగులగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అనే అంశంపై ప్రత్యేకంగా ఆరాతీశారు. తూకం విధానం, తేమ కొలిచే పరికరాల పనితీరు, ధాన్యం నిల్వ సదుపాయాలు, గన్నీ సంచుల లభ్యత వంటి అంశాలను సమీక్షి ంచారు.అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు. రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, కాటారం తహసీల్దార్ ఏ.నాగరాజు, వ్యవసాయ అధికారులు, పిఏసిఎస్ సిఈఓ ఎడ్ల సతీష్, సిబ్బంది, పాల్గొన్నారు.

## నామినేషన్‌ల స్వీకరణకు

# సర్వం సిద్ధం

### -నామినేషన్‌ల స్వీకరణపై

### సమన్వయ సమావేశం

**కాటారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మూడవ విడత పంచాయతీ నామినేషన్‌ల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు, పంచాయతీ కార్యదర్శులకు నామినేషన్‌ల స్వీకరణపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. కాగా నామినేషన్‌ల స్వీకరణకు సంబంది.ంచిన మెటీరియల్‌లను డిస్ట్రిబ్యూషన్ చేశారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### -రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని

**ఖమ్మం డిసెంబర్ 2, ప్రభాత వార్త :**





రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని నిజామాబాద్, కామారెడ్డి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ, దాఖలైన నామినేషన్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండవ విడత నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, మూడవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కూడా తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు.ఖమ్మం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నట్లు, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, మొదటి దశ నామినేషన్ల పరిశీలన కూడా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని, పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ స్ జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ఎస్ టి టీములు పనిచేస్తున్నాయన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, సిపిఓ శ్రీనివాస్, డిసిఓ గంగాధర్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**చిట్యాల, డిసెంబర్ 2 ప్రభాతవార్త :**
చిట్యాల మండల కేంద్రానికి చెందిన కోడెల సమ్మయ్య, కల్వచర్ల కృష్ణమూర్తిలు అనారోగ్యముతో సోమవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ తొలి శాసనసభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మృతుల కుటుంబాలను పరమాశించి ఓదార్చారు.




## పర్ణశాల రామయ్యను దర్శించుకున్న సీఎంఓ ప్రిన్సిపల్ సెక్రటరీ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
5భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం కు అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలం పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.ఎస్ శ్రీనివాసరాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచవటి కుటీరాన్ని తిలకించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు పర్ణశాల దేవస్థాన ప్రాసస్త్యాన్ని వివరించారు. ఆయన వెంట భద్రాచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.దామోదర్ రావు, దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్, భద్రాచలం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
మద్యం మత్తులో పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి చెందిన ఘటన దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని పైడిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఈ మేరకు ఎస్సై గణేష్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి... కట్టం రామయ్య(50) రోజువారి వ్యవసాయ కూలీగా పని చేస్తుంటాడని, మద్యపానం అలవాటు ఉండటంతో గత రెండు రోజులుగా అధికంగా సారా సేవించి భోజనం మానేసాడని, వ్యవసాయ పనుల నిమిత్తం మంగళవారం ఉదయాన్నే భార్య పొలం పనులకు వెళ్లి 11 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూడగా నోట్లో నురగలు కారుతూ స్పృహ లేని స్థితిలో ఉన్నాడని, దగ్గరకు వెళ్లి చూడక పురుగుల మందు వాసన వచ్చిందని భార్య కట్టం నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొందని తెలిపారు. వైద్యం నిమిత్తం చిన్న బండి రేవులోని ఆస్పత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్యం నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రి కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరిస్తారు. కావున్న మధ్యం మత్తులోనే పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా ధ్రువీకరించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## దివ్యాంగ చిన్నారులకు ఆటల పోటీలు

**భద్రాచలం (టౌన్), ప్రభాతవార్త :**



భద్రాచల పట్టణంలోని భవిత పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా నిర్వహించిన ఆటల పోటీలు చిన్నారుల్లో అసాధారణ ఉత్సాహాన్ని నింపాయి. పాఠశాల ప్రాంగణం చిన్నారుల ఉత్సాహంతో నిండిపోయింది. భవిత టీచర్లు పద్మ, సుమలత ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో దివ్యాంగ చిన్నారులు తమ ప్రతిభను మరింత మెరుగ్గా చాటుకున్నారు. ప్రతి ఆటలో పాల్గొన్న చిన్నారులు తమలో ఉన్న సామర్థ్యాన్ని వెలికి తీసి ప్రతిభను చాటుకున్నారు. వారిలో కనిపించిన ధైర్యం, పట్టుదల, పోటీ భావన చూసి అక్కడున్నవారు అభినందనలు కురిపించారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి బుధవారం జరగనున్న దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక బహుమతులను అందజేయనున్నట్లు పద్మ తెలిపారు. ఈ కార్యక్రమాలు చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా, తమ ప్రతిభను ప్రపంచానికి చూపించేందుకు మంచి వేదికగా నిలుస్తున్నాయని పలువురు ప్రశంసిస్తున్నారు.

# నామినేషన్ కేంద్రాల ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణను సక్రమంగా ఉండాలి

### పరిశీలించిన జిల్లా సాధారణ పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి



**కొత్తగూడెం, డిసెంబరు 2 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించేందుకు జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి మంగళవారం జిల్లాలో పర్యటించారు. జిల్లాలోని ముల్కలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాలలోని పలువురు నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. సంబంధిత మండలాల్లో నామినేషన్ల స్వీకరణ పద్ధతి, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వంటి అంశాలను ఖచ్చితంగా పరిశీలించిన పరిశీలకుడు,



అభ్యర్థులు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిష్పక్షపాత వాతావరణంలో నామినేషన్ కార్యక్రమాలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన ముల్కలపల్లి మండలం పరిధిలోని సీతారాంపురం, ముల్కలపల్లి, జగన్నాథపురం గ్రామ పంచాయతీలను, అలాగే అన్నపురెడ్డి పల్లి మండలంలోని అన్నపురెడ్డిపల్లి, నరసాపురం, పెద్దిరెడ్డిగూడం గ్రామ పంచాయతీలను సందర్శించి నామినేషన్ కేంద్రాల్లో జరుగుతున్న పనితీరును సమీక్షించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ పరిశీలనలో సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే గిరిజనేతరులు కుట్ర చేస్తున్నారు

### జేఏవైఎస్ మండల అధ్యక్షుడు కాలం నరసింహారావు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 2:** మండలంలో కొందరు గిరిజనేతరులు తమ రాజకీయ లబ్ధి కోసం ఏజెన్సీ ఏరియాలో గిరిజనులకు అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తున్నారని (జేఏవైఎస్) జై ఆదివాసి యువశక్తి సంఘం మండల అధ్యక్షుడు కాలం నరసింహారావు ఆరోపించారు. మండల పరిధిలోని గుండెపుడి గ్రామ పంచాయతీ రామచంద్రాపురం గ్రామంలో సంఘ సభ్యులు, యువతతో కలిసి మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 నాటి నుండి భారత రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు జూలూరుపాడు గ్రామపంచాయతీతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను షెడ్యూల్ ప్రాంతంగా గుర్తించటం జరిగిందన్నారు. రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన గిరిజనుల హక్కులను కాలరాసేందుకు కొందరు గిరిజనేతరులు ప్రయత్నం చేయడం



బాధాకరమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల గిరిజన హక్కు చట్టాలను కాపాడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలకు ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సంఘం మండల కార్యదర్శి వాడె నరసింహారావు, ఉపాధ్యక్షులు ముక్తి రమేష్, ఈసం రాము, గడిగె లెనిన్, ముక్తి వెంకటేశ్వర్లు, ఈసం బుచ్చిరాములు, జార సాయి, పద్దం సుగుణ, కృష్ణవేణి, తాటి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ బిడ్డ, అథ్లెటిక్ కల్తి అశోక్‌కు ఘన సన్మానం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 2:**



మండల పరిధిలోని గుండెపుడి గ్రామ పంచాయతీలో ఉన్న గిరిజన గ్రామం వీరభద్రాపురంలో ఆదివాసీ బిడ్డ కల్తీ అశోక్ అథ్లెటిక్స్ లో 8సార్లు జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొని పదుల సంఖ్యలో మెడల్స్ సాధించి, తన ప్రతిభను కనబరిచి గొప్పగా రాణించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన అశోక్ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడంతో పాటు ఈ ప్రాంతానికి గుర్తింపు తీసుకురావడం పట్ల పలువురు ఆశ్రమ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ గుండెపుడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరి సుమంత్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు కాళ్లూరి వెంకటేశ్వరావు క్రీడాకారుడు కల్తీ అశోక్ ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సహకారంతో అశోక్ క్రీడా ప్రతిభను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సహకారం అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవ్వాది వీరయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంచర్ల హరీష్, భూక్యా నర్సింహారావు, హలావత్ భద్రు, బాదావత్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# చివరి రోజు నామినేషన్లు వేసేందుకు భారీగా తరలి వచ్చిన అభ్యర్థులు

### జనసంద్రంతో కోలాహలంగా మారిన నామినేషన్ కేంద్రాలు

### ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు

**చంద్రుగొండ ప్రభాతవార్త** రెండో విడత నామినేషన్ల ఘట్టం చివరి రోజుకు చేరుకోవడంతో గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు, నామినేషన్లు వేసేందుకు భారీ సంఖ్యలో నామినేషన్ కేంద్రాలకు తరలివచ్చారు. మంగళవారం చివరి రోజు కావడంతో అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్ష నాయకులు తమ అభ్యర్థులతో మేళ తాళాలతో భారీ సంఖ్యలో నామినేషన్ కేంద్రాలకు తరలివచ్చారు. నామినేషన్లు చివరి రోజు కావడంతో అభ్యర్థులు నామినేషన్ కేంద్రాల వద్ద క్యూ కట్టారు. దీంతో నామినేషన్ వేసే కేంద్రాల వద్ద అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులతో, జనసంద్రంగా మారాయి. మండలంలో ఏర్పాటుచేసిన చంద్రుగొండ, దామరచర్ల, రావికంపాడు, గానుగపాడు, నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ తమ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు. చివరి రోజు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, టిడిపి, సీపీఎం, సిపిఐ, ఎంఎల్ న్యూడెమోక్రసీ, పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.








# బీజేపీ నేత పానిశెట్టి వెంకటేశ్వర్లు ముందస్తు అరెస్ట్

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా ప్రతిపక్ష నాయకులపై జరుగుతున్న అక్రమ ముందస్తు అరెస్టులలో భాగంగా మంగళవారం ఉదయం పాల్వంచ పోలీస్ అధికారులు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తిరుగుతూ, ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుర్వినియోగానికి ఉదాహరణ. ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కడానికి చేస్తున్న ఈ చర్యలను ప్రజలు ఖండించాలి" అని పిలుపునిచ్చారు.

# ఓటు హక్కు వినియోగంపై కళాకారుల అవగాహన కార్యక్రమం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 2:**



జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి హస్గర్ హుస్సేన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సారథి పర్యవేక్షణలో మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఓటు హక్కు వినియోగంపై పాటలు పాడుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మన ఓటు ద్వారా అద్భుతమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చుని, మన ఓటు ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వెలకట్టలేనిదని ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆట, పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు షేక్ మూసా, బాలు కాంపల్లి, వెంకట్ నకిరికంటి, గుగులోత్ నీల, మిట్టపల్లి నరేందర్ పలువురు కళాకారులు కళారూపాలు ప్రదర్శించారు.

# ఏరియాలో నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

### దివ్యాంగుల దినోత్సవ ఆటల పోటీల నిర్వహణ: ఏరియా జీఎం

**రుద్రంపూర్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవము సందర్భంగా బుధవారం ఉదయం 10 గంటలకు కొత్తగూడెం ఏరియా ఆద్వర్యంలో రుద్రంపూర్ ఆర్‌సిఓఏ క్లబ్లో దివ్యాంగ ఉద్యోగులకు, కొత్తగూడెం ఏరియా పరిధిలోని దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించు కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని జీఎం షాలేం రాజు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం సంబంధిత అధికారులతో దివ్యాం గుల ఆటల పోటీల నిర్వహణ కార్యక్రమమునకు కావలసిన పనులను పూర్తి చేయాలని అలాగే దివ్యాంగ ఉద్యోగులు, కొత్తగూడెం ఏరియా పరిధిలోని దివ్యాంగ పిల్లలు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# మై సెల్ఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధ్యక్షతన మంగళవారం ములుగు జిల్లా పరిధిలోని 40 ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కెరియర్ గైడెన్స్ పై ఒక్క రోజు ఓరియంటేషన్ నిర్వ హించడం జరిగింది. ఈ కార్య క్రమంలో భాగంగా మై సెల్ఫ్ అనే ఈవెంట్ జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

### విద్యార్థుల జీవితాలలో కీలక మార్పుకు నాంది.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు కెరీర్ ఎంపికలో స్పష్టత, దిశానిర్దేశం ఎంతో ముఖ్యం అని తెలిపారు. ఈ నేపథ్యంలో మొత్తం 30 ప్రత్యేక సెషన్ల ద్వారా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించ నున్నట్లు వివరించారు.ప్రతి సెషన్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొం దించడం, భవిష్యత్ లక్ష్య నిర్ధారణ, వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్యావ కాశాలు, పోటీ పరీక్షల అవగాహన, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించనుందని తెలిపారు.ఈ సెషన్లను ఉపాధ్యాయులు సమర్థవంతంగా సమన్వయం చేసి, ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమం నుండి గరిష్ట ప్రయోజనం పొందేలా చూడాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడంలో ఈ కార్యక్రమ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

### మారుమూల ప్రాంతాల్లో ఉన్న ఒక్క విద్యార్థి ప్రయోజకుడు అయిన ఈ కార్యక్రమ లక్ష్యం నెరవేరినట్టే.

**శ్రీలక్ష్మి రెడ్డి,కీస్టోన్ పాఠశాలల ఫౌండర్**

కీస్టోన్ పాఠశాలల ఫౌండర్ శ్రీలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... ములుగు వంటి మారుమూల ప్రాంతాల్లో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే బాధ్యత క్రియాశీలకమని,ఈ కార్యక్రమం ద్వారా ఒక్క విద్యార్థి ప్రయోజకుడు అయినా విజయం సాధించినట్టేనని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా ప్రోత్స హించాలని తెలిపారు.అదేవిధంగా,విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఉన్నత విద్యా అవకాశాలు, స్కాలర్‌షిప్‌లు, ప్రపంచ స్థాయి అవకాశాలపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యం అని సూచించారు.ఈ కార్య క్రమంలో భాగంగా మంచి ప్రతిభ కనపరచిన 5 గురు విద్యార్థులకు డిగ్రీ పూర్తి చేసే వరకు స్కాలర్షిప్ అందచేస్తామని తెలియచేశారు.



### ప్రతి పాఠశాలలో సమగ్రత వాతావరణం ఏర్పడిన చర్యలు చేపట్టాలి

**సిద్ధార్థ రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి.**

జిల్లా విద్యాశాఖాధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు పొందే అవగాహన పాఠశాలలస్థాయిలో విద్యార్థులకు ఉపయోగపడేలా అమలుకావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పాఠశాలలో సమగ్ర కెరీర్ గైడెన్స్ వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు, ఉల్లాస్ కోఆర్డినేటర్ కృష్ణబాబు, ఏ స్క్వేర్ ఫౌండేషన్ ప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు

జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐపిఎస్.

గట్టమ్మ దేవాలయం వద్ద భక్తులు ఇబ్బంది పడకూడదని సూచన.

రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు.







**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం మహా జాతర కోసం వచ్చే భక్తులు ముందుగా జాకారం సమీపంలోని గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించుకుంటారని,ఆ సమయంలో భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను, ట్రాఫిక్ నియంత్రణకు వీలుగా ఏర్పాట్లు చేయాలని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు. నూతన రహదారుల ఏర్పాట్ల విషయమై, రోడ్డు విస్తరణ పనుల విషయమై అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖల అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్, ములుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శంకర్ నాయక్, ములుగు సిఐ సురేష్, ములుగు ఎస్ఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## చల్వాయి గ్రామపంచాయతీ సర్పంచ్ గా మేకల రాధా సుదర్శన్

గోవిందరావుపేట ప్రభాతవార్త

డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ చొరవతో సాధ్యంమండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన చల్వాయి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికల రాధా సుదర్శన్ ఎన్నిక లాంచనప్రాయం అయింది. ఈ గ్రామపంచాయతీ నుండి సుమారు 8 మంది వరకు సర్పంచ్ పదవి పోటీలో ఉండగా డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ తన సొంత గ్రామం కావడంతో గత మూడు రోజులుగా తను పార్టీలతో సమావేశం నిర్వహించి ఇతర పార్టీల నాయకులను ఒప్పించి కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ పదవి లభించేలా వ్యవహరించారు. 14 వార్డులకు కాను ఏడు వార్డులు కాంగ్రెస్



పార్టీకి నాలుగు వార్డులు బి ఆర్ ఎస్ కు మూడు వార్డులు బిజెపి పార్టీ ఉండేలా చర్చల ద్వారా సఫలీకృతం చేశారు. మేకల రాధా భర్త అయినా సుదర్శన్ గతంలో 2006 నుండి 2011 వరకు చల్వాయి గ్రామ సర్పంచ్ పనిచేశారు. తన భర్త సుదర్శన్ పరిపాలన అనుభవంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని రాధ తెలిపారు. కాగా తన సొంత గ్రామాన్ని ఏకగ్రీవం చేసుకొనడంలో పైడాకుల అశోక్ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీలు కూడా అశోకుని అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు.

## డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా పరిధిలో నేడు జరిగే డయల్ యువర్ డి.యం. టి జి ఆర్ టి సి డయల్ యువర్ ఆర్టీసీ కార్యక్రమం దిగ్విజయం చేయాలని వరంగల్ 2 డిపో ఆర్టీసీ డిఎం యం. రవిచందర్ కోరారు. మధ్యాహ్నం 12:00 గంటల నుండి 01:00 గంట వరకు టి జి ఆర్ టి సి వరంగల్ 2 డిపో నందు డయల్ యువర్ ఆర్. టి. సి. డి.యం. కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని .ములుగు జిల్లా పరిధిలో ని ప్రయాణికులు 7382425150 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యల ను టి జి ఆర్ టి సి, వరంగల్ 2 డిపో డీఎం కు సలహాలు సూచనలు సమస్యలను తెలియజేయవచ్చునని,ఈ అవకాశం సద్వినియోగం చేసుకొనగలరని డిపో మేనేజర్ యం.రవిచందర్ తెలియజేశారు

## నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

ములుగు జిల్లా బండారుపల్లి రోడ్డు గిరిజన భవన్ లో ఉదయం 10.00 గంటలకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించబడును. అందుచేత ములుగు జిల్లాలోని దివ్యాంగులందరు అధిక సంఖ్యలో పాల్గొని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవన్ని విజయవంతం చెయ్యవలసినదిగా జిల్లా సంక్షేమ అధికారి తుల రవి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## కల్లు గీత కార్మికుల సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం

కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు

**ములుగు బ్యూరో ప్రభాత వార్త,** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు



కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలు చేస్తామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇటీవల సూర్యాపేట లో జరిగిన కేజీ కేస్ రాష్ట్ర మహాసభలో నూతనంగా ఎంపికైన అనంతరం మహమ్మద్ గౌస్ పల్లి తాటి వనంలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జరిగిన సమావేశంలో రవి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆన్నారు. రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు కల్లుగీత కార్మికుల సమస్యల పైన కనీసం సమీక్ష కూడా చేయక కపోవడం చాలా బాధకరమని అన్నారు.ఈ రెండు సంవత్స రాల కాలంలో 550 కి పైగా తాటి చెట్ల పైన నుండి పడిన బాధితులకు 13 కోట్ల రూపాయలు ఎక్స్గ్రేషియాలు మరియు తాడి కార్పొరేషన్ చెక్కులు ఇప్పటివరకు ఇవ్వక పోవడం శోచనీయమన్నారు .50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి గీత వృత్తి పింఛను ఇవ్వాల్సి ఉండగా రెండు సంవత్సరాలు దాటినా కూడాపింఛన్ సైట్ ఓపెన్ చేయక పోవడం వల్ల అర్హులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు,.జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెడతామని హామీ ఇచ్చినా కూడా. ఇప్పటికీ అమలు చేయలేదన్నారు ఏజెన్సీ ఏరియా లపై గత ప్రభుత్వంలో మాట్లాడిన ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సమీక్ష చేయాలనీ అలాగే 560 జీవో ప్రకారం అన్ని సొసైటీలకు 10 ఎకరాల భూమి తాటి చెట్ల పథకం కోసం కొని ఇవ్వాలని డిమాండ్ చేశారు,. ఇప్పటికైనా కల్లుగీత వృత్తి సమస్యలపై ముఖ్యమంత్రి సమీక్ష జరిపి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని లేనిచో పోరాటాలు తప్పవని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు తిర్రి సంపత్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు..

## హిందూ ధర్మం ప్రపంచానికి ఆదర్శం..

. ఇల్లందు అర్బన్, డిసెంబర్ 2, ప్రభాత వార్త:

సనాతన హైందవ ధర్మ పవిత్ర గ్రంథమైన భగవద్గీత జనించిన రోజు. కలియుగం లెక్క ప్రకారం 5223 సంవత్సరముల క్రితం మార్గశిర మాస శుక్లపక్షం ఏకాదశి రోజున కురుక్షేత్రంలో అర్జునుడు తన యొక్క బంధుమిత్ర పరివారమును చూసి వారిపట్ల ప్రేమతో యుద్ధం చేయను అన్న సందర్భంలో శ్రీ కృష్ణ పరమాత్మ తన యొక్క విశ్వరూపాన్ని ప్రదర్శించి అర్జునుడికి ఉపదేశం చేసినదె భగవద్గీతగా జననం పొందినది. ఈ యొక్క భగవద్గీత ను కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ వారి యొక్క జీవితాలలో పారాయణం చేసి అనుసరించడం వల్ల సమాజంలో చక్కటి పౌరులుగా అవడమే కాక జీవన్ముక్తి ప్రాప్తిస్తుంది. ప్రపంచంలో ఏ మత గ్రంథానికి జన్మదినం జరుపుకోరు కానీ భగవద్గీతకు మాత్రమే జయంతోత్సవాలు జరుపుతారు. ప్రస్తుత కాలంలో హైందవంలో ఉన్నటువంటి యువత పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడి మన యొక్క హిందూ సనాతన సాంప్రదాయ ఆచారాలు అందులో భాగంగా భగవద్గీత పారాయణము కూడా చేయటం లేదు. ఈ ప్రవర్తన హైందవ సనాతన ధర్మం ప్రమాదంలో ఉందనే ఉద్దేశంతో మానవాళి అందరికీ భగవద్గీత ట్రస్ట్ ను స్థాపించడం జరిగింది. గీత నేర్చుకో నీ రాత మార్చుకో అనే నినాదంతో బాల్యంలోనే ప్రతి ఒక్కరూ భగవద్గీత పైన అవగాహన పెంచుకొని అందులోని శ్లోకాలు తప్పకుండా నేర్చుకోవాలి అనే సదుద్దేశంతో విద్యార్థి దశలోనే భగవద్గీతను ఉచితంగా పంపిణీ చేయాలనె సంకల్పంతో ది 1 12 2025 సోమవారం రోజున సాయంత్రం 5 గంటలకు పరమ పవిత్రమైన భగవద్గీత యొక్క శోభాయాత్రను శివాజీ చౌక్ అంబజార్ నందలి హిందూ వర్తక గ్రంథాలయం ఆవరణలోని శ్రీ ఉమా గణపతి శివాలయంలో భగవద్గీతకు ప్రత్యేకమైనటువంటి పూజలను ఆచరించి రథముపై అధిరోహింపచేసి దివ్య భవ్యమైనటువంటి శోభాయాత్ర ఇల్లందు యొక్క పురవీధులలో తీయడం జరిగింది. ఈ బృహత్తరమైన కార్యక్రమంలో మానవాళి అందరికీ భగవద్గీత



ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు డీకే శ్రీనివాస్ గారు కార్యదర్శి మాధురి గారు అలాగే వారితోపాటు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ హిందూ ఐక్యవేదిక సభ్యులు పులిగండ్ల గంగధర్, జానకిరామ్, మద్ది సతీష్, లక్షి ్మ నర్సింగ్, బండి వెంకటేశ్వర్లు, కిరణ్, అరవింద్, మామిడి జయప్రకాష్, పగడాల చందు నరసింహమూర్తి, వేముల రాజేశ్వరరావు, సతీష్ ఖండేల్వాల్, నందకిషోర్, పుణ్య నాయక్, రమణ లు పాల్గొని భగవద్గీత యొక్క విశిష్టతను తెలుపుతున్న కరపత్రాలను ప్రజలకు పంచుకుంటూ యాత్రను చేయడం జరిగినది. మానవాళి అందరికి భగవద్గీత ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డి.కె. శ్రీనివాస్ మాట్లాడుతూ కోర్టు హాల్ లో భగవద్గీత మీద చేయి పెట్టించి ప్రమాణం చేపిస్తారు. భగవద్గీత చదివి తమ జీవితంలో ఆచరించడం వల్ల కోర్టుకు వెళ్ళే అవకాశమే రాదు మరియు దివంగతులు అయిన వారి వద్ద గీతను మైకుల్లో మోగిస్తూ అపహాస్యం చేయరాదు అని అలాగే భగవద్గీత నేర్చుకోవాలని కుతూహలం ఉన్న వారికి ట్రస్టు ద్వారా ఉచితంగా గీత గ్రంథాన్ని ఇవ్వబడును అని గీతా ప్రేమికులు అందరూ ట్రస్ట్ కి సహకరించ గలరని అన్నారు. ఈ యొక్క శోభాయాత్రకు ఇల్లందు పురవీధులలోని వ్యాపారస్తుల నుండి విశేషమైనటువంటి ఆదరణ లభించింది.




## ముఖ్యమంత్రి పర్యటన నేపద్యంలో సీఐటీయు నాయకులను ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించాలి

: సీఐటియు

గుండాల డిసెంబర్ 2 ప్రభాతవార్త :



జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మహిళ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వజ్జ సుశీల ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ జిల్లా నాయకురాలు ఎండీ నజ్మా, జబ్బ ఆదిలక్షి ్మ లతో పాటు ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మండల నాయకురాళ్లు విజయలక్ష్మీ ్మ,వినోద, ఈశ్వరి,భద్రమ్మా,సమ్మక్కలను గుండాల పోలీసులు మహిళా నాయకుల అని చూడకుండా ముందస్తు అరెస్టు చేయడం సరైంది కాదని తహసిల్దార్ వద్ద బైండోవర్ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఇదే నా ప్రజాపాలన ప్రశ్నించారు ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా సిఐటీయు నాయకులను అరెస్టు చేయడాన్ని సీఐటీయు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు.ముఖ్యమంత్రి వస్తుంటే తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయమని విజ్ఞప్తులు కూడా ఇవ్వ డానికి వీలు లేకుండా ప్రభుత్వం నిర్బంధం విధించడం సరికాదని , ఈ అక్రమ అరెస్టులను ప్రజాతంత్ర వాదులు ఖండించాలని వారు కోరారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పల్లివేట

ఉత్సవం మధిర డిసెంబర్ 2 ప్రభాతవామ్మధిర

పట్టణంలోని లడక బజార్ అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం అయ్యప్ప స్వామి పల్లివేట ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథం పై ఉంచి అయ్యప్ప స్వాములు భజనలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. స్వామివారి ఆలయాన్ని నిర్మించి 18 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పల్లి వేట కార్యక్రమంలో కేరళ నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన వాయిద్య బృందాలు, డీజే వాహనం కోలాట బృందాలు, మహిళలు, మాలదారులు స్వామివారి పాటలతో మధిర పురవీధులలో స్వామి వారి పల్లి వేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి గ్రామోత్సవం సందర్భంగా స్థానిక లడక్ బజార్ దేశభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో స్వామివారి ఆలయం వద్ద నుండి రైల్వే గేట్ వరకు మామిడి తోరణాలు కొబ్బరి ఆకులు అరటి బోదేలు కాషాయ త్వరణాలతో అందంగా అలంకరించారు. గ్రామోత్సవం



అనంతరం తిరిగి స్వామివారి ఆలయం వద్దకు చేరుకున్న స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ మండపంలో ఉంచి పల్లికురుప్పు( శయ్య ) కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారితో పాటు మాలదారులు, భక్తులు ఆలయ మండపంలో నిద్ర చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు చలువాది ధర్మారావు, చలువాది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, గురుస్వాములు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, చెరుపల్లి శ్రీధర్, పాసికంటి గాంధీ, భాస్కర్ స్వామి తో పాటు పెద్ద ఎత్తున అయ్యప్పలు భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా అవార్డు పొందిన ఆశ నాగమణి



మధిర డిసెంబర్ 2 ప్రభాతవార్త

ఉత్తమ సేవ అవార్డుకు దెందుకూరు పిఎస్సి పరిధిలో ఆశా వర్కర్ గా పని చేస్తున్న అల్లిక నాగమణి ని ఎంపిక చేశారు.ప్రపంచఎయిడ్స్ దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున ఖమ్మం యస్ ఆర్ !!బిజీ ఎన్ ఆర్ కళాశాల జరిగిన ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి రామారావు ఉత్తమ ఆశ కార్యకర్త గా ప్రశంస పత్రం షీల్డ్ అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ లు డిటిసిఓ డా.వరికూటి సుబ్బారావు డా.వేణు మాధవ్, యూనిట్ సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది వైద్య లు పృథ్వీ, శృతి, వైద్య ఆరోగ్య సిబ్బంది అభినందనలు తెలిపారు.

## వల్లభి చెక్‌పోస్ట్‌లో వాహనాల తనిఖీలు




ప్రభాతవార్త.ముదిగొండ మండలం వల్లభి వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను సీఐ మురళి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మద్యం, నగదు, అక్రమ రవాణా నిరోధంపై పోలీసులు అప్రమత్తంగా పనిచేస్తున్న తీరు ఆయన పరిశీ లించారు.సీఐ మురళి స్వయంగా వాహనాలను ఆపించి తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘనకు ఎట్టి పరిస్థితుల్లో అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. వాహనాల తనిఖీలో ఒక కారుపై "ప్రభుత్వ విధులు" అనే స్టికర్ అనుమతి లేకుండా పెట్టినట్టు గుర్తించిన ఆయన, అది తొలగించాలని ఆదేశించారు. ఉద్యోగి కుమారుడు అన్న కారణంతో ఎవరికి ప్రత్యేక హక్కు లేదని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమ రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. అనంతరం వల్లభిలోని ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సీఐ మురళి పరిశీలించి ఏర్పాట్లను సమీక్షి ంచారు.

## విజయవాడ నుంచి తప్పిపోయిన 9ఏళ్ల బాలుడిని తల్లికి సురక్షితంగా అప్పగించిన ముదిగొండ పోలీసులు



ముదిగొండ ప్రభాతవార్త:

విజయవాడకు చెందిన 9 ఏళ్ల ఆలకుంట జోగేష్ తప్పిపోయి ఖమ్మం–ముదిగొండ రూట్లో ప్రయాణిస్తున్న సమయంలో బస్సు కండక్టర్‌కు అనుమానం రావడంతో బాలుడిని ముదిగొండ పోలీసులకు అప్పగించాడు.బాలుడు రెండురోజులుగా తప్పిపోయినట్టు గుర్తించిన ముదిగొండ పోలీసులు, బాలుడి వివరాలను సేకరించి వెంటనే విజయవాడ టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం ఇద్దరు స్టేషన్ల మధ్య సమన్వయంతో బాలుడిని అతని తల్లి వద్దకు తీసుకువచ్చి ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై హరిత, సీఐ మురళి ఆదేశాల మేరకు సురక్షి తంగా అప్పగించారు.సమయోచితంగా స్పందించిన బస్సు కండక్టర్‌కి మరియు బాలుడిని కాపాడిన ముదిగొండ పోలీసులకు స్థానికులు అభినందనలు తెలియజేశారు.

## డ్రైవర్ నిరక్ష్యంతో ప్రమాదం - బస్సు చక్రం కింద పడి మహిళకు తీవ్ర గాయాలు

ముదిగొండ ప్రభాతవార్త:

ముదిగొండ ప్రధాన సెంటర్‌లో మంగళవారం ప్రమాదం చోటుచేసుకుంది. వలభి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఎక్కే ప్రయత్నంలో డ్రైవర్ నిరక్ష ్యంగా బస్సును కదిలించడంతో కమలాపురం గ్రామానికి చెందిన మరికంటి శ్రీలత బస్సు వెనుక చక్రం కింద పడిపోయారు.ఈ ప్రమాదంలో ఆమె రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి. అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించిన తరువాత ఆమెను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ, డ్రైవర్లు పూర్తిస్థాయి జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు.

# సర్వజ్ఞలో ఘనంగా జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 2, ప్రభాత వార్త: ఖమ్మం పట్టణంలోని వీడిఓస్ కాలనీ సర్వజ్ఞ పాఠశాలలో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ..కాలుష్యం నియంత్రణ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భోపాల్ గ్యాస్ విషాద ఘటన మనకు పరిసరాల రక్షణపై మరుపురాని పాఠాన్ని నేర్పిందని తెలిపారు. స్థానిక స్థాయిలోనే కాలుష్యం నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఖమ్మం అభివృద్ధికి కేంద్ర నిధులే ఆధారం



## రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపులు శూన్యం.

## విలేకరుల సమావేశంలో బిజెపి ఖమ్మం జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి

## పోటీ చేసే అభ్యర్థులకు బీజేపీ భరోసా

## భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

ఖమ్మం డిసెంబరు 2, ప్రభాత వార్త: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులు, పథకాల ద్వారానే జరుగుతోందని బీజేపీ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బద్దం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మోదీ సంక్షేమ పథకాలను చూసే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోందని, సుమారు 75 శాతం గ్రామాలు కేంద్రం సహాయంతోనే అభివృద్ధి చెందాయని అన్నారు. మంగళవారం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వర అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులను కేటాయించినప్పటికీ, వారి పదవులను నిలుపుకోవడానికి, గ్రూప్ రాజకీయాలను కట్టడి చేయడానికి తప్ప, ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఇచ్చిన నిధులు శూన్యం అని నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఏకగ్రీవాల కోసం డబ్బు ఇవ్వడం లేదా ప్రత్యర్థులను బెదిరించడం వంటి చర్యలకు కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నారని, అభ్యర్థులు లొంగకపోతే వారి కుటుంబ సభ్యులను కూడా వేధిస్తున్నారనే ఆరోపణలు చేశారు. నామినేషన్ల విషయంలో ఎక్కడైనా సమస్య ఎదురైతే, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభ్యర్థులకు అండగా నిలబడి, అన్ని విధాలా సహకరిస్తారని హామీ ఇచ్చారు. అభ్యర్థులందరూ ధైర్యంగా పోటీ చేస్తే, ప్రజలే కాంగ్రెస్ పార్టీని ఓడిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, నాయకులు సన్నీ ఉదయ ప్రతాప్, వక్క లంక సుబ్రహ్మణ్యం , మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, దొంగల సత్యనారాయణ, శీలం పాపారావు, రవి రాథోడ్ , వీరల్లి రాజేష్ ,సుదర్శన్ మిశ్రా ,దొడ్డ అరుణ, నెల్లూరి బెనర్జీ , రజినీ రెడ్డి, సురేందర్ రెడ్డి, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయండి

## నిర్బంధాలతో పాలన సాగించలేరు:

## కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:




అక్రమ అరెస్టులతో పాలన సాగించలేరని, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్తగూడెం పర్యటన నేపథ్యంలో టూ టౌన్ పోలీసులు కాపు సీతాలక్ష్మిని హౌస్ అరెస్ట్ చేశారు. ఆమె స్పందిస్తూ.. ప్రజా పాలన చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాల పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టి పెట్టకుండా, ప్రశ్నించే వారిని అరెస్టు చేయడంపై దృష్టి పెడుతున్నారని విమర్శించారు. స్థానిక ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ సీఎం కొత్తగూడెంలో పర్యటిస్తున్నారని చెప్పారు. అరకొరగా ఇందిరమ్మ చీరలు ఇచ్చి ఆ చీరలనే కట్టుకొని సభకు రావాలని చెప్పడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. అదుపులోకి తీసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ లో చేరిన నాగారం మాజీ సర్పంచ్లు బానోతు రాజా,మంగమ్మ

## కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న మాజీ మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: పాల్వంచ మండలం పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లు బానోత్ రాజా, బానోతు మంగమ్మ బిఆర్ఎస్ పార్టీ కి



రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు.మంగళవారం నాగారంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని కొత్వాల అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేపడుతున్నారని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా చూడాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు వీసంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల మంగయ్య, జలగం హనుమంతయ్య, జలగం బాబూరావు, మెంటం రాము, జలగం ఈశ్వరయ్య, సుధాకర్, చౌగాని నాగేశ్వరరావు, బానోతు వినయ్, బానోతు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన కోనేరు చిన్ని

## హెలిపాడ్ వద్ద కోనేరును పలకరించిన ముఖ్యమంత్రి

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు కొత్తగూడెం వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పూల బొకే అందించి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ఆయనను చిరునవ్వుతో పలకరించడం జరిగింది. మంగళవారం కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో కేఎస్ఎం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రారంభించేందుకు ఆయన వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కోనేరు చిన్ని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీని కొత్తగూడెంలో ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆ యూనివర్సిటీని కొత్తగూడెంలో ఏర్పాటు చేయించేందుకు కృషిచేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నిష్పక్షపాతంగా నామినేషన్ల ప్రక్రియ కొనసాగాలి

## పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి

ములకలపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియను జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మండలాల్లోని పలు నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ల స్వీకరణ పద్ధతిని, కేంద్రాల్లో అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలను, ఎన్నికల రికార్డుల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే సిబ్బంది హాజరు వివరాలను కూడా ఆయన తనిఖీ చేశారు.ఈ పరిశీలన అనంతరం పరిశీలకుడు అధికారులతో మాట్లాడుతూ, అభ్యర్థులు మరియు సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. నామినేషన్ కార్యక్రమాలను పూర్తిగా నిష్పక్షపాత వాతావరణంలో కొనసాగించాలి అని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియ బలోపేతం అయ్యేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ పర్యటనలో ఆయన ముల్కలపల్లి మండలం పరిధిలోని సీతారాంపురం, ముల్కలపల్లి,జగన్నాథపురం గ్రామపంచాయతీలలోని కేంద్రాలను పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యానికి ఉపాధ్యాయుల కృషి తోడైతే అద్భుత విజయాలు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 02, ప్రభాత వార్త:



ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల నైపుణ్యాలు కలిపి ప్రభుత్వ విద్య ఉన్నత స్థాయి లక్ష్యాలను చేరేందుకు కృషి కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ప్రభుత్వ పాఠశాలల మధ్య పోటీగా నిర్వహించిన పాఠశాల పరిశుభ్రత, నీటి నిర్వహణ, పర్యావరణ సంరక్షణ, విద్యార్థుల్లో స్థిరమైన జీవనశైలి అలవాటు పెంపు పట్ల అద్భుతమైన ప్రతిభ కనబర్చిన ఖమ్మం అర్బన్ లోని కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాల, అయ్యగారి పేట (బాలికలు), మల్లారం, చెన్నూరు, వేపకుంట్ల, చిన్న కోరుకొండి, జల్లేపల్లి, కుర్నవల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ప్రశంసపత్రాలు అందించి, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..మనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి, ఉపాధ్యాయుల కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు.స్వచ్ఛ హరిత విద్యాలయాల కోసం సర్వేలో పాల్గొని అత్యధిక స్కోర్ పొందిన 8 పాఠశాలలు జిల్లా నుండి ఎంపిక కావడం గర్వకారణమని కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారిణి చైతన్య జైని, జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ బాజోజు ప్రవీణ్ కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ , ఏఎమ్ఓ ప్రభాకర్, పాల్గొన్నారు.




# డిజిటల్ అరెస్ట్.. బెదిరింపులను నమ్మొద్దు"

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**

డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామని బెదిరించి, డబ్బులు డిమాండ్ చేసే సైబర్ నేరగాళ్ళ మాయమాటలు నమ్మి మోసపోవద్దని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో ఖమ్మం పోలీస్ శిక్షణ కేంద్రంలో 150 మంది విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..మీ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు,




వీగిశలను ఎవరితోనూ పంచుకోవద్దని అన్నారు. అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్‌లను తెరవవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్, బెదిరింపుల గురించి భయపడవద్దని అన్నారు. డబ్బును బదిలీ చేయమని లేదా నగదు తీసుకుని ఇవ్వమని కోరే ఇటువంటి అభ్యర్థనలను విశ్వసించవద్దని




పేర్కొన్నారు. మీరు ఏదైనా మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్, సిఐ నరేష్ కుమార్ సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలిసి నెలనెలా వెన్నెల బృందం

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అనుదీప్ దురిశెట్టి ని కలిసి శాలువా బొకేతో నెల నెల వెన్నెల బృందం ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేల్పుల విజేత ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేముల సదానంద్ లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. గత నెల గత నెల నెలా...వెన్నెల 100వ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి నెలనెలా వెన్నెల కార్యక్రమాన్ని తిలకించి ఖమ్మం ప్రేక్షకుల కళాభిమానుల ఆదరణను చూసి మాట ఇచ్చి వెంటనే ఖమ్మం గుమ్మానికి తలమానికంగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రం ను ఆధునీకరించాలని



అధికార యంత్రాంగం అందరినీ వెంట తీసుకొని భక్త రామదాసు కళాక్షేత్రం లోని అణువణువు తిరిగి వాటన్నింటినీ పాయింట్ చేసి మరీ వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారని అందుకు ఖమ్మం నెల నెల వెన్నెల కార్యక్రమం నిర్వాహకులు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. సమస్యను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి స్పందించి వెంటనే ఆచరణ రూపం దాల్చడం ఖమ్మం కళాభిమానులు కళాకారుల తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఇటువంటి అధికారులు మన జిల్లాకు రావటం ఖమ్మం కళాకారులు కళాభిమానులు చేసుకున్న అదృష్టం అని ఉద్ఘాటించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పంద నప్రధానంగా నాటక ప్రదర్శనలకు కేంద్రస్థానంగా భక్త రామదాసు కళాక్షేత్రం తయారు కావాలని అందుకు అవసరమైన టెక్నీషియన్స్ ను పిలిపించి అందుకు అవసరమైన ఎస్టిమేషన్ వేసి అత్యాధునిక హంగులతో నిర్మించుకుందామని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేద్దామని అన్నారు.

# డి.ఎం.హెచ్.ఓ.ఆకస్మిక తనిఖీలు

**ఖమ్మం వైద్య విభాగం, డిసెంబర్ 2(ప్రభాత వార్త)**

జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రామారావు తనదైన శైలిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మంగళవారం అర్బన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూ.పి.హెచ్.సి. బిల్డింగ్ ను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. మొదటగా అటెండెన్స్ రిజిస్టర్ ప్రకారం సిబ్బంది హాజరు పరిశీలించారు. ఆశ డే నెలవారీ మీటింగ్ లను షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ నెలలో హెచ్.ఐ.వి./ ఎయిడ్స్, సుఖవ్యాదులు, రక్తదానం, సరఫరా పై అవగాహన కల్పించారా అని ఆశ నోడల్ పర్సన్ ను అడిగి తెలుసుకున్నారు. ఏ.ఎన్.సి రిజిస్టర్, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్, ఇమ్యూనైజేషన్ మాతా శిశు సంరక్షణ కార్డ్ లో నమోదు చేసిన అంశాలను, ఈ నెలలో ( ఈ.డి.డి ) ప్రసవానికి వున్నవారి వివరాల లిస్ట్ ను పరిశీలించారు. ఆన్లైన్, ఆఫ్లైన్ రిపోర్టులను వెంటనే పంపించాలని, హెచ్.ఎం.ఐ.స్. పోర్టల్ లో అన్ని వివరాలను తప్పక నమోదు చేయాలనీ,



విధుల్ని సక్రమంగా నిర్వర్తించాలని, ప్రజలకు వైద్య సేవలు వందకు వంద శాతం నిబద్ధతతో అందించాలని, సమయపాలన, క్రమశిక్షణ పాటించాలని ప్రభుత్వ ప్రసవాలను పెంచాలని , ఎన్.సి.డి. స్క్రీనింగ్ రెగ్యులర్ గా నిర్వహించాలని, ఓ.పి. సంఖ్య పెరగాలని, తెలిపారు. ఆ సమయంలో డా. దేవి శ్రీ, హెల్త్ సూపర్వైజర్ రజని, ఏ.ఎన్.ఎం.లు శారద, లక్ష్మి ప్రసన్న, రహీంబీ , సంధ్యా , కావ్య, శిరీష, ల్యాబ్ టెక్నీషియన్ ఉమారాణి , ఫార్మాసి ఆఫీసర్ ముదస్సర్, నర్సింగ్ ఆఫీసర్ షమీమ్, ఆశ కార్యకర్తలు యూ.పి.హెచ్.సి. లో విధుల్లో వున్నారు.

# న్యాయవాద సంక్షేమానికి కృషి: హైకోర్టు జిపి సుజాత



**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా సోమవారం ఖమ్మం బార్ న్యాయవాదులను కలిసి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కూరపాటి సుజాత కోరారు. తనను గెలిపిస్తే న్యాయవాద సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ , వెల్ఫేర్ ఫండ్, న్యాయవాళ్లకు హెల్త్ ఇన్సూరెన్స్, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, ఇళ్ల స్థలాలు తదితర సంక్షేమ పథకాలు న్యాయవాదులకు అందే విధంగా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు, కార్యదర్శి గద్దల దిలీప్, ఉపాధ్యక్షురాలు విజయశాంత తదితర న్యాయవాదులు పాల్గొన్నారు

# చెల్లని చెక్కు కేసులో సంవత్సరం జైలు శి క్ష

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త.**

ఖమ్మం లీగల్ ఖమ్మం పట్టణంలోని నర్తకి దియేటర్ ప్రాంతానికి చెందిన ఏ. రవిబాబు బాబు 48 కి చెల్లని చెక్కు కేసులో నిందితునికి సంవత్సరం జైలు శిక్షతో పాటు పిర్యాదికి పదొమ్మిది లక్షల రూపాయలు నష్టపరిహారం క్రింద చెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రథమశ్రేణి కోర్టు న్యాయాది కారి ఏపూరి బిందు ప్రియ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం రూరల్ మండలం సత్యనారయణ పురం కొత్తురు గ్రామానికి చెందిన ఫిర్యాది వద్ద నిందితుడు తన వ్యాపార అవసరాల నిమిత్తం 12 డిసెంబర్ 2014 నాడు 15 లక్షల రూపాయలు రుణం గా తీసుకోని తీసుకుని అదె రోజు ప్రాంసరీ నోట్ నిందితుడు ఫిర్యాది కి వ్రాయించి ఇచ్చినాడు తరువాత ఫిర్యాది తన ఋణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా 6 జూన్ 2016 నాడు 19 లక్షల రూపాయలకు చెక్కు నిందితుడు ఫిర్యాదికి జారీ చేయగా అట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమ చేయగా నిందితుని ఖాతాలో సరిపడా నగదు లేనందున తిరస్కారణకు గురి అయినది తరువాత ఫిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీస్ జారీ చేసి కోర్టులో ప్రేవేటు కేసు దాఖలు చేయగా కేసులోని సాక్షలను విచారించిన న్యాయాదికారి నెరం బుజువు కావడంతో పై విదంగా శిక్ష విదిస్తు తీర్పు చేప్పారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తం: పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**

ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆటోల ద్వారా మైక్ ల ద్వారా మాల్స్, రైల్వే స్టేషన్స్ బస్టాండ్, రద్దీ ప్రాంతాలలో సైబర్ నేరాలపై ప్రచారం చేస్తున్నట్లు తెలిపారుప్రధనంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల మరింత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్లు, వెబ్ సైట్లు రూపొందించి, తక్కువ పెటుబడితో అధిక లాభాలు వస్తాయని, వాట్సాప్. టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇమెయిల్ ద్వారా లింక్ పంపుతూ..మోసపూరిత వాగ్దానాలతో చేసి డబ్బు బదిలీ చేయించుకుని మోసం చేశారని పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి మోసపురిత ఆఫర్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మోసగాళ్లు పెద్ద కంపెనీ ।శివీ వచ్చిందని నమ్మదగిన ప్రకటనలు, నకిలీ వెబ్ సైట్ లు సృష్టిస్తారు. ఆ లింక్ లేదా ఫారమ్ ద్వారా బ్యాంక్ అకౌంట్ వివరాలు, త్ళ్ళుు, శితివి లేదా గీశ। ద్వారా చెల్లింపులు చేయమని చెబుతారు. డబ్బు బదిలీ చేసిన తర్వాత మోసగాళ్లు వెబ్ సైట్ మూసేసి మాయం అవుతారు. కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికేట్లు లేదా రసీదులు కూడా పంపి మోసం చేస్తారు. సోషల్ మీడియా, వ్యక్తిగత మెసేజ్ ల ద్వారా వచ్చిన ।శివీ ఆఫర్లను నమ్మవద్దని, ఎవరైనా ముందుగా"అడ్వాన్స్ పేమెంట్" లేదా"రిజిస్ట్రేషన్ ఫీజు" అడిగితే డబ్బు పంపవద్దని సూచించారు. తక్కువ పెట్టుబడితో లాభాలు వస్తాయని సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోలు, వాట్సాప్ గ్రూపులు లేదా టెలిగ్రామ్ ఛానెల్ ల ద్వారా"రోజుకు వేలల్లో లాభం","100 రిటర్న్" అంటూ ప్రకటనలు చేస్తారు. మొదట యాప్ లేదా వెబ్ సైట్లో రిజిస్టర్ చేయమని చెబుతారని, చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టగానే కొంత లాభం చూపించి నమ్మకం కలిగిస్తారని అన్నారు. ఆ తరువాత పెద్ద పెట్టుబడి పెట్టమని ప్రోత్సహిస్తారు. విత్ డ్రా చేయాలంటే"ట్యాక్స్","సర్వీస్ చార్జ్" పేరుతో డబ్బు అడుగుతారు.

చివరికి వెబ్ సైట్ లేదా యాప్ యాక్సెస్ నిలిపివేసి, డబ్బుతో మాయమవుతారని అన్నారు. ఎవరైనా వీడియో కాల్, వాట్సాప్ లేదా మెసేజ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి పిర్యాదు చేయండి.



# హనుమాన్,శివ స్వాములకు అన్నదానం..

**కొండమల్లేపల్లి, 2డిసెంబర్,ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లిలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం ఆంజనేయ,శివ భక్తులకు చందంపేట విద్యుత్‌శాఖ ఏఈ పెద్దిశెట్టి వసంత్‌కుమార్ సింధు దంపతులు తమ కుటుంబసభ్యులతో కలిసి అన్నదానం నిర్వహించారు. అనంతరం స్వాములు వారిని శాలువాతో సన్మానించి ఆశిస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులు పెద్దిశెట్టి కృష్ణయ్య అంజమ్మ దంపతులు, స్వాములు కొండల్,శ్రీనివాస్, వెంకటేష్,రమేష్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# ఏజెంట్ ఆఫీస్‌లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలి

## మణుగూరు ఏరియా

## టిబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 02:**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా ఏజెంట్ కార్యాలయంలో తాగు నీరు కోసం ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం విలేకరుల తో మాట్లాడారు. ఆఫీస్ సెక్షన్ లో పని చేసే ఉద్యోగులకి తాగు నీరు అందించడం కోసం నీటి క్యాన్ ల ద్వారా సమీపంలోని బేస్ వర్క్ షాప్ నుంచి తీసుక రావడం వల్ల సమయం వృధా కావడమే కాకుండా నీరు కలుషితం అయ్యే ప్రమాదం లేకపోలేదన్నారు. ఆఫీస్ సిబ్బంది కోసం తెచ్చిన తాగు నీరు కేవలం ఆఫీస్ వారికే పరిమితం అవుతుందని నిరంతరం అనేక పనుల పై ఆఫీస్ కు వచ్చే కార్మికులు వారి కుటుంబ సభ్యులు, సందర్శకులకు తాగు నీరు అందుబాటులో లేక పోవడం వల్ల ట్యాంక్ లలో నిల్వ చేసిన గోదావరి నీటినే తాగుతున్నారని కలుషిత నీరు తాగడం వల్ల కార్మికులు వారి కుటుంబ సభ్యులతో పాటు సందర్శకుల ఆరోగ్యాలు దెబ్బతినే ప్రమాదం లేకపోలేదన్నారు. ఈ సమస్య పై పీకే ఓసీ పీవో ను కలిసి కోరినట్లు అయన తెలిపారు.

# నేడు ప్రెసిడింగ్ ఆఫీసర్స్‌కు శిక్షణ

## ఎంపీడీవో టి. శ్రీనివాసరావు

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 02:**



మణుగూరు మండలంలోగ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు - 2025 నిర్వహణలో భాగంగా మణుగూరు మండల పరిధిలో నియమించబడిన ప్రెసిడింగ్ ఆఫీసర్స్ (పీవో ) లకు శిక్షణ కార్యక్రమం ఈ నెల 3వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మణుగూరులోని కిన్నెర కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు మణుగూరు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ (ఎంపీడీఓ),సహాయ జిల్లా ఎన్నికల అధికారి (ఏ డి ఈ ఏ) టీ.శ్రీనివాస రావు తెలిపారు. అయన మంగళవారం విలేకరుల తో మాట్లాడారు. ఈ శిక్షణను ఒక్క సెషన్‌గా మధ్యాహ్నం ఏర్పాటు చేయడం ద్వారా పాఠశాలల పనితీరుకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోబడినవి అన్నారు. ఎన్నికల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత, సజావైన వ్యవస్థను నిర్ధారించడానికి ఈ శిక్షణ అత్యంత కీలకమైందన్నారు. మణుగూరు మండలంలోని వివిధ శాఖల్లో విధులు నిర్వహించే, శిక్షణ కోసం నియమించబడిన ఉద్యోగులందరూ పై సూచించిన శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరారు. ఈ శిక్షణలో పాల్గొనడం ప్రతి ప్రెసిడింగ్ ఆఫీసర్ యొక్క బాధ్యత ఎన్నికల ప్రక్రియ విజయవంతం కావడానికి ఇది అత్యంత అవసరమని అయన తెలిపారు.

# మంత్రి తుమ్మలను కలిసిన లగడపాటి

## జిల్లాలో అభివృద్ధి పనులపై మంత్రికి వినతి...

**లక్ష్మీ మ్రదేవిపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ తాళ్లూరి వెంకటేశ్వరరావు నివాసానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావును శ్రీనగర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. పాల్వంచ దమ్మపేట క్రాస్ రోడ్ నుండి, సూర్యాపేట దేవరపల్లి హైవేను కలిపే విధంగా, ఒక జాతీయ రహదారి అవసరమని, తద్వారా ములకలపల్లి దమ్మపేట, గిరిజన ప్రాంతాలకు, మంచి కనెక్టివిటీ ఉంటుందని, అలాగే వెస్ట్ బెంగాల్, ఒడిస్సా, ఉత్తరాంధ్ర ప్రజలకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని విన్నవించి ఒక వినతి పత్రం ఇచ్చారు. జిల్లా నాయకులు పైడి వెంకటేశ్వరరావు, బిక్కసాని నాగేశ్వరావు, మాజీ వార్డు సభ్యులు వట్టికొండ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి విలేకరులపై వివక్ష

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

నిత్యం వార్తలు రాసే కొత్తగూడెం, పాల్వంచ విలేకరులను సీఎం పర్యటన సందర్భంగా ఎవరు పట్టించుకోకుండా వివక్ష చూపించారు. స్వయానా మంత్రే దగ్గరుండి ఖమ్మం నుంచి ప్రత్యేకంగా బస్సులో పిలిపించుకొని ఆ విలేకరులకు సెంట్రల్ పార్కులో పసందైన విందు భోజనాలు దగ్గరుండి వడ్డించారు. కానీ కొత్తగూడెం పాల్వంచ విలేకరులకు మాత్రం డిపిఆర్ఓ గుంపులో గోవింద లాగా కళాకారులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఏదో మమా అనిపించారు. ఇది ఇలానే కొనసాగితే స్థానికంగా ఉండే విలేకరులకు ఇలాంటి గౌరవం ఉండదని దీనిని ఇక్కడితోనే కట్టడి చేయాల్సిన అవసరం ఉందని, దీనిపై స్పందించాల్సిన సమయం ఆసన్నమైందని జర్నలిస్టులు కోరుతున్నారు.

# సీఎం పర్యటనకు గట్టి బందోబస్తు

## పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్ డిసెంబర్ 2 ప్రభాతవార్త :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కలెక్టరేట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ డెత్కొత్తగూడెం కలెక్టరేట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎరుమూల రేవంత్ రెడ్డి విచ్చేశారు ఈ సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారథ్యంలో పోలీసు అధికారులు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎప్పటికప్పుడు అనుమానితులను తనిఖీ చేస్తూ సభ ప్రాంగణంలో ఎలాంటి అల్లర్లు గొడవలకు తావు లేకుండా పర్యవేక్షి ంచారు అనుమతి లేకుండా ఇతరులను ఎవరిని లోనికి పంపించలేదు ఎక్కడికి అక్కడ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ సీఎం పర్యటన విజయవంతంగా ముగిసేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# జర్నలిస్టు ఇమంది ఉదయ్ కుమార్ అక్రమ అరెస్టు

## అరెస్టును ఖండించిన జర్నలిస్టులు

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



కొత్తగూడెం నియోజకవర్గంలో మంగళవారం సీఎం పర్యటన సందర్భంగా మంగళవారం ఉదయం టీయూడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ ను కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.. దీంతో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అక్రమ అరెస్టులపై నిరసన తెలిపేందుకు జర్నలిస్టులు పోలీస్ స్టేషన్కు తరలివచ్చారు. టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు, ఇందిరమ్మ ఇండ్లు హెల్త్ కార్డులు కోసం గతంలో సీఎం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి వచ్చిన సందర్భంలో నిరసన తెలిపారు. ఈనేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కొత్తగూడెం మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న క్రమంలో ఉదయ్ కుమార్ ను ముందస్తు అరెస్టు చేశారు.. ఈ అక్రమ అరెస్టులకు నిరసనగా జర్నలిస్టులు, జర్నలిస్ట్ సంఘాలు మద్దతు తెలిపాయి. దీంతో దిగివచ్చిన పోలీసులు మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో టీయూడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం టి యు డబ్ల్యూ జే ఐ జేయు నిరంతరం పోరాటం చేస్తుందని ఎట్టి పరిస్థితుల్లో వెనక్కు తగ్గదని అరెస్టులతో ఉద్యమాన్ని అణచలేరని హెచ్చరించారు. ఈశ్వర్, ఏర్పుల సుధాకర్, లక్ష్మణ్, సైదులు, కోలా కుమార్, సత్యనారాయణ, కొండా జంపన్న, కిరణ్ కుమార్, చదలవాడ సూరి, మురళి కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# పులుల గణన పకడ్బందీగా నిర్వహించాలి

## డి ఎఫ్ ఓ మోహిద్దీన్

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 2**



పులుల గణనను పూర్తిస్థాయిలో, ఎటువంటి పొరపాటుకు అవకాశం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ మొహిద్దిన్ సిబ్బందికి సూచించారు. ఏడూళ్ల బయ్యారం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అయన సిబ్బందికి పులుల గణన విధానాలు, వాటి అడుగుజాడల గుర్తింపు, కెమెరా ట్రాప్‌ల అమరిక, అదేవిదంగాడేటా సేకరణ పద్ధతులపై వివరించారు. అనంతరం ఎఫ్డివో మాట్లాడుతూ, అటవి సంపద పరిరక్షణలో పులుల సంఖ్య అంచనా అత్యంత కీలకమని, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గణన సమయంలో నిర్దేశిత మార్గదర్శకాలను ఖచ్చితంగా అనుసరించి, ప్రతి సమాచారం సరిగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. ఎఫ్ఆర్వో తేజస్వీ, డిఆర్వో అరుణ, వెంకటేశ్వర్లు, బిట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 3న దివ్యాంగులకుక్రీడా పోటీలు

## మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 02:**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియాలో సింగరేణి ఆధ్వర్యంలో దివ్యాంగులకు క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు. అయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం 2025 సందర్భాన్ని పురస్కరించుకొని ఈ నెల 3వ తేదీన ఉదయం 10 గంటలకు పివి కాలనీ భద్రాద్రి స్టేడియం నందు సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు(దివ్యాంగులకు) క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవసర పిల్లలలో ఆత్మ స్థైర్యాన్ని నింపి వారిని ప్రోత్సహించేందుకు గాను క్రీడా పోటీలు నిర్వహించాలని నిర్ణయించడమైందని అ న్నారు. ఈ క్రీడాపోటీలు మానసిక వికలాంగులకు మరియు శారీరక వికలాంగులకు వారికి అనువైన పద్దతిలో రన్నింగ్ రేస్, బాల్ త్రో, లాంగ్ జంప్ వంటి సులువైన ఆటలను ఆడించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం కూడా అందజేయడం జరుగుతుందని, మణుగూరు ప్రాంత దివ్యాంగుల పాఠశాలల విద్యార్థులు, ఇతర దివ్యాంగులు కూడా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవలసినదిగా అయన తెలిపారు.

# ఎక్కువ నగదు తీసుకువెళ్ళవద్దు

## మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్.

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 02:**



గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు 2025 నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉందని ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు నగదుతో ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో సరైన పత్రాలు వెంట తీసుకువెళ్లకుంటే ఇబ్బంది పడే అవకాశం ఉందని, ఎక్కువ నగదు తీసుకువెళ్ళవద్దు అని మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరుల తో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న విషయం చాలా మందికి తెలియక సాధారణ పరిస్థితుల మాదిరిగా నగదుతో ప్రయాణం చేస్తే అధికారులు పట్టుకుని సీజ్ చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. పక్కా ఆధారాలతోనే 50 వేలకు మించి నగదును తీసుకువెళ్లాలని సూచించారు. తనిఖీ కేంద్రాల వద్ద సరైన ఆధారాలు చూపించకపోతే ఆ నగదును సీజ్ చేస్తామని తెలిపారు.

## సీఎం రేవంత్‌ను కలసిన మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుమ్మడి నరసయ్య

**ఇల్లందు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మంగళవారం పాల్వంచ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను వివరించే వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రజల తరఫున ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.నరసయ్య సమర్పించిన డిమాండ్లలో ఇల్లందు పోడు రైతులకు భూపట్టాలు ఇవ్వడం, కొమరారం,బోడు ప్రాంతాలను ప్రత్యేక మండలాలుగా ఏర్పాటు చేయడం, ఇల్లందుకు రెవెన్యూ డివిజన్ హోదా కల్పించడం, సీతారామ ప్రాజెక్టు జలాలను ఇల్లందుతో పాటు మహబూబాబాద్ నియోజకవర్గానికి కూడా అందేలా చర్యలు తీసుకోవడం ముఖ్య అంశాలుగా నిలిచాయి.వినతిపత్రాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నరసయ్య లేవనెత్తిన సమస్యలను



పరిశీలించి సానుకూల చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని నరసయ్య తెలిపారు. ప్రస్తావించిన ప్రతి అంశం న్యాయమైనదే. ప్రభుత్వం వాటిని పరిగణనలోకి తీసుకుంటుందిఅని సీఎం స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, యాకూబ్ షావలి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**ఇల్లందు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

:ఎన్నికల నియమావళికి విరుద్ధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటారనే నేపంతో మంగళవారం ఇల్లందు భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ విధంగా పర్యటిస్తారని, ఇది పూర్తిగా ఎన్నికల నియమావళికి విరుద్ధమని తక్షణమే ఎన్నికల కమిషన్ స్పందించి నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, మాజీ వార్డు కౌన్సిలర్ జెకె శ్రీనివాస్, నాయకులు సిలివేరి సత్యనారాయణ, పరుచూరి



వెంకటేశ్వర్లు, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, చాంద్ పాష, రవి కాంత్, వార రమేష్, మీర్జా బేగ్ తదితరులు ఉన్నారు.





## ఇల్లందు జెకె పై ఓసిలో సింగరేణి కార్మికుడు గుండెపోటు తో మృతి

**ఇల్లందు అర్బన్, డిసెంబర్2, ప్రభాతవార్త:**



ఇల్లందు ఏరియాలో విషాదం చోటు చేసుకుంది. జెకె పై ఓసిలో విధులు నిర్వహిస్తున్న 59 ఏళ్ల సింగరేణి కార్మికుడు పాల్వాయి శ్రీనివాసులు గుండెపోటుతో మృతి చెందారు. శ్రీనివాసులు మంగళవారం ఉదయం డ్యూటీకి హాజరయ్యారు. మధ్యాహ్న సమయంలో అకస్మాత్తుగా తీవ్ర గుండెపోటు రావడంతో వారు కుప్పకూలిపోయారు. వెంటనే తోటి కార్మికులు ఆమెను సింగరేణి వైద్యశాలకు తీసుకెళ్లగా, వైద్యులు ఇప్పటికే మరణించినట్లు నిర్ధారించారు.సాగించుకుంటే, శ్రీనివాసులకు 2011 లో గుండె నొప్పి రావడంతో స్టంట్ పెట్టించుకున్న విషయం ఉన్నది. దీంతో మెడికల్ బోర్డ్‌కు దరఖాస్తు చేసినప్పటికీ మంజూరు పొందలేదు.శ్రీనివాసుల మృతి పట్ల సింగరేణి గుర్తింపు సంఘం నాయకులు, ఐఎన్టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు, టీబీజీకేఎస్ నాయకులు తదితరులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పిస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సంపులో పడి చనిపోయిందా.. లేక చంపేశారా

**'ఇల్లందు , డిసెంబర్ 2, ప్రభాతవార్త:**



మండలంలోనిమామిడిగూడెం పంచాయతీ సుంకరగూడెం గ్రామంలో నాలుగేళ్ల చిన్నారి ప్రాణసీ (4) సందేహాస్పదంగా మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఇంటి ఆవరణలో ఆడుకుంటున్న చిన్నారి ఒక్కసారిగా అదృశ్యమై, పక్క ఇంటి నీటి సంపులో చిన్నారి మృతదేహం తేలింది.స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం – సుంకరగూడెం గ్రామానికి చెందిన ప్రభాకర్ – తేజా దంపతుల చిన్న కుమార్తె ప్రాణసీ సోమవారం సాయంత్రం ఇంటి నుంచి ఆడుకోవడానికి బయటకు వెళ్లింది. ఎప్పటిలాగే గంటసేపట్లో ఇంటికి రావాల్సి ఉండగా, రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. గ్రామమంతా వెతికిన అనంతరం పక్క ఇంటి ఆవరణలోని నీటి సంపులో చిన్నారి మృతదేహం కనిపించింది.అయితే ఈ ఘటనపై కుటుంబ సభ్యులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు."సంపు ఉన్న ఇంటికి గేటుకు గొలుసు



తాళం వేసి ఉంది. నాలుగేళ్ల బుడతడు ఆ ఇనుప గేటు ఎలా ఎక్కుతుంది? లోపలికి ఎలా వెళ్తుంది? సంపు అంచు చాలా ఎత్తుగా ఉంటుంది. ఒంటరిగా పడిపోయే అవకాశం లేదు" అంటూ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఘటనాస్థలానికి చేరుకున్న ఇల్లందు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం. పోస్టుమార్టం రిపోర్ట్, సాంకేతిక ఆధారాలతో పాటు స్థానికుల వాంగ్మూలాలనుసేకరిస్తున్నాంఅని ఇల్లందు సీఐ తెలిపారు.చిన్నారి మృతి కేవలం ప్రమాదమా.. లేక కుటుంబ సభ్యులు చెబుతున్నట్లు హత్యానా అన్నది దర్యాప్తు అనంతరమే తేలనుంది.చిన్నారి మృతికి ఎమ్మెల్యే సంతాపం సంపులో పడి మృతి చెందిన చిన్నారి ప్రాణసి మృతదేహాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం సందర్శించారు. ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న చిన్నారి మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం మృతికి గల విషయాలను కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోరం కనకయ్య అడిగి తెలుసుకున్నారు. చిన్నారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కారులో మాయమై... కాంగ్రెస్‌లో చేరిపోయారు

**ఇల్లందు, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



మూడు రోజులుగా అదృశ్యమైనట్టు పోలీసులకు ఫిర్యాదు చేసి అందర్నీ ఆందోళనకు గురిచేసిన సుభాష్‌నగర్ మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ... మంగళవారం ఆకస్మాత్తుగా కాంగ్రెస్ పార్టీలో చేరి సంచలనం సృష్టించారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరిన ఆమెతో పాటు ఆమె భర్త నరసయ్య, పలువురు మాజీ వార్డు సభ్యులు కూడా పార్టీ కండువా కప్పుకున్నారు.ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య స్వయంగా వచ్చి వల్లాల మంగమ్మ దంపతులతో పాటు మాజీ వార్డు సభ్యులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులకు సముచిత స్థానం కల్పిస్తాం. ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ పక్కా ఇంటి హామీ, సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాంమహేష్, మండలటౌన్ అధ్యక్షులు పులి సైదులు, చిట్టిబాబు, నర్సింహరావు, ఆళ్ల నాగేశ్వరరావు, రామచంద్రు, ధనుంజయ్, ఈసం లక్ష్మణ్, గుమ్మడి అపర్ణ, సుదర్శన్, కోరి డానియల్ తదితరులు పాల్గొన్నారు.బిఆర్ఎస్ నాయకుల ఆగ్రహంమూడు రోజుల క్రితం మిస్సింగ్ అయినా సుభాష్ నగర్ మాజి సర్పంచ్ వల్లలా మంగమ్మ తీరు పై బిఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్, సిలివేరు సత్యనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారాలి అనుకుంటే బజాప్తా మారొచ్చు ఇలా సమాజాన్ని, మరియు పోలీస్ వ్యవస్థను, ప్రజల్ని పక్క దోవ పట్టించే అవసరం ఏముందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హాస్టల్స్‌లో మెనూ కచ్చితంగా అమలు చేయాలి

**10వ తరగతిలో 100 ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి: డిప్యూటీ డైరెక్టర్ అశోక్**

**ఇల్లందు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**



ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ హాస్టల్స్‌లో విద్యార్థులకు నిర్ణీత మెనూను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.మంగళవారం ఇల్లందు ఏటిడిఓ కార్యాలయంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, ఎస్సీ ఆర్‌పీలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సంక్షేమం, చదువు నాణ్యతపై పూర్తి శ్రద్ధ



పెట్టాలని, పాఠశాలలకు చేరే నిధులు, సంక్షేమ పథకాలు ఎటువంటి లోపాలు లేకుండా ప్రతీ విద్యార్థికి అందేలా చూడాలని సూచించారు.ఉద్దీపకం కార్యక్రమం అమలులో కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎస్సీ ఆర్‌పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు సమగ్ర ప్రణాళికతో కోచింగ్ ఇచ్చి, 100 శాతం ఫలితాల సాధనకు అన్ని పాఠశాలలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పాఠశాల శుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, నిధుల సక్రమ వినియోగంలో అలసత్వం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.సమావేశానికి ఏటిడిఓ యు. భారతీదేవి అధ్యక్షత వహించగా, పలు ఆశ్రమ పాఠశాలల హెచ్ఎంలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఎస్సీ ఆర్‌పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# హైస్కూల్‌లో పుస్తక సమీక్షకుల క్లబ్ ఏర్పాటు

**అశ్వారావుపేట టౌన్, డిసెంబర్2 ప్రభాతవార్త:**

గ్రంథాలయ పిరియడ్ నిర్వహణలో భాగంగా స్థానిక హైస్కూల్‌లో విద్యార్థులచేపుస్తక సమీక్షకుల క్లబ్ ను మంగళవారం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగ హెచ్ఎం పి హరిత మాట్లాడుతూ పుస్తకం మంచి నేస్తం అని ఆ పుస్తకాని చదవడమే కాకుండా పుస్తక ప్రియులను తయారు చేయడం కోసం సమీక్ష ఎంతగానోఉపయోగపడుతుందని విద్యార్థులలో పుస్తక సమీక్ష చేసే అలవాటున పెంపొందించుటకోసం క్లబ్ ను ఏర్పాటు చేసామన్నారు. ఈ క్లబ్ నిర్వహణలోప్రతీనెలా



సమీక్షా పోటీలు, సమన్వయ సమావేశాలు జరిపి పుస్తక పఠనాశక్తినిపెంపొందిస్తామని తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త, సిఆర్‌పి సిద్ధాంతపుప్రభాకరాచార్యులు మాట్లాడుతూ పాఠకులకు పుస్తకాన్ని రుచి చూపించడమే పుస్తక సమీక్ష అని సమీక్షకులు పుస్తకంపై తన భావాలను వెలిబుచ్చి ముందుగానే పాఠకులమెదళ్లలో ఆ పుస్తకంపై మక్కువ పెంచుకోవడానికి, ఆసాంతం చదవాలనే దృక్పధాని సమీక్షకులు కల్పిస్తారని ఆవిధమైన లేఖనా సామర్థ్యాన్ని ఆలోచనా విధానాన్నివిద్యార్థులలో కల్పించడానికి ఈ క్లబ్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.క్లబ్ గౌరవాధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయురాలు హరిత, కన్వీనర్ గాగ్రంధాలయ ఇంచార్జి, తెలుగు ఉపాధ్యాయులు పుల్లయ్య విద్యార్థి కన్వీనర్ గాఎండి తహసీన్ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులునర్సింహారావు, హరిబాబు, దుర్గయ్య, రమాదేవి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## రూ.20వేలు దాటిన పామాయిల్ గెలల ధర

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

నవంబర్ నెలకు గాను టన్ను పామాయిల్ గెలల ధర రూ.20వేల మార్క్‌ను దాటింది. తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ అధికారులు నవంబర్ నెలకు గాను టన్నుపామాయిల్ ధర రూ.20,506లు నిర్ణయిస్తూ మంగళవారం ధరను ప్రకటించారు. గతనెలలో టన్ను ఒక్కంటికి పామాయిల్ ధర రూ.19,681లు ఉండగా ప్రస్తుతం రూ.825లు పెరిగి రూ.20,506లుగా నిర్ణయించ బడిరది. రూ.20వేల మార్క్‌నుపామాయిల్ గెలల ధర పెరగడంతో రైతులకు ఊరట లభించింది.

## 10వ వార్డు సిపిఎం అభ్యర్థినిగా కొప్పుల అంజలి నామినేషన్ దాఖలు



**దమ్మపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

స్తానిక సంస్థల ఎన్నికలలో భాగంగా దమ్మపేట మేజర్ పంచాయతీ పరిధిలోని 10వవార్డు నుండి సిపిఎం పార్టీ బలపర్చిన అభ్యర్థిని మంగళవారం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. సిపిఎం నాయకుడు కొప్పుల శ్రీనివాసరావు భార్య కొప్పుల అంజలి పార్టీ తరపున నామినేషన్‌ను ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువరు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## లాజర్‌కు నివాళి అర్పించిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

స్థానిక పాత్రికేయుడు కొల్లి రవి కిరణ్ తండ్రి కొల్లి లాజర్ అనారోగ్య కారణాలతో పరిస్థితి విషమించి మంగళవారం మరణించారు. కాగా విషయం తెలుసుకున్నస్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ ప్రమోద్, నండ్రు రమేష్ తదితరులతో కలిసి రవి కిరణ్ ఇంటికి వెళ్ళి లాజర్‌భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. పలువురు పాత్రికేయులు లాజర్‌కు నివాళులు అర్పించడం జరిగింది.



## దమ్మపేటలో రసవత్తర పోరు కు రంగం సిద్ధం

**దమ్మపేట రూరల్ డిసెంబర్ 2 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో రాజకీయ కేంద్రంగా ఉన్న దమ్మపేట మేజర్ పంచాయతీ ఎన్నికల పోరు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ లతోపాటు మాజీ ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు ఈ మండలానికి చెందిన వారు కావడంతో దమ్మపేట మేజర్ పంచాయతీ ఎన్నిక సర్వత్ర ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రముఖ నేత పగడాల రాంబాబు సతీమణి రమాదేవి, బిఆర్ఎస్ పార్టీ నుంచి కాకలు తీరిన రాజకీయ యోధుడు అపర చాణిక్యుడిగా పేరుపొందిన ధారా యుగంధర్ సతీమణి ధారా రోహిణి పోటీపడుతుండడంతో ఇతరత్ర ఉత్కంఠ నెలకొంది. ఇరువురి నేతలకు తమ తమ సామాజిక వర్గాలు సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్నారు. ఆర్థిక ,అంగ బలంలో ఇద్దరు సమఉజ్జీలు. దమ్మపేట మేజర్ పంచాయతీలో సుమారు 8000 ఓటర్లు ఉండగా 14 వార్డులు ఉన్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతోపాటు నీటిపారుదల అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ యువ నేత మువ్వ విజయ్ బాబు మద్దతిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని దారా రోహిణి కి మాజీ ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్మన్ అసాధ్యాన్ని సుసాధ్యం చేసే యువనేత ఫైటర్ రావు జోగేశ్వరరావు లు మద్దతు పలుకుతున్నారు. ప్రచారంలో ధారా యుగంధర్ సతీమణి రోహిణి ముందంజలో ఉండగా పగడాల రాంబాబు సతీమణి నామినేషన్ల ఘట్టం చివరి రోజైన మంగళవారం నుంచి జోరుగా ప్రచారం చేస్తున్నారు. రాజకీయ పరిశీలకుల అంచనాల ప్రకారం ధారా యుగంధర్ ఎత్తులు, పైఎత్తులతో పాటు ప్రచారంలోనూ దూసుకుపోతున్నారు.

## నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి

**ఏన్కూరు,డిసెంబర్ 02, ప్రభాత వార్త :**

స్థానిక సంస్థలకు సంబంధించిన నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని కల్లూరు సబ్ క లెక్టర్ అజయ్ యాదవ్ సూచించారు. మండలంలో మూడోవ విడ తలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా.. మండలం లోని 21 గ్రామపంచాయతీలలో 178 వార్డులకు మూడోవ తేదీన జరిగే స్థా నిక సంస్థల ఎన్ని కల నామినేషన్ కార్యక్రమాన్నికి అధికారులు సిద్ధంగా ఉం చారా లేదా అనే విషయాన్ని ఆయన క్షుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించేందు కు ఏన్కూరు మండలంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పర్యటిం చారు.తూతక్కలింగన్నపేట గ్రామపంచాయతీలోని..ఏన్కూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ల కేంద్రాలను ఆయన పరి శీలించి అధికారులకు తగిన సూచనలు..సలహాలు..అందజేశారు.మండలం లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో..నామినేషన్..పోలింగ్ కేం ద్రాలు అక్కడ ఉన్న సౌకర్యాలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశా రు.మండలంలో ఎన్ని గ్రామపంచాయతీలు ఉన్నాయని..ఎంతమంది ఓటర్లు ఉన్నారని ఎంపీఈఓ జీవీఎస్ నారాయణను ఆయన అడిగి తెలుసుకున్నా రు.మూడోవ విడతలో మండలంలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎ న్నికల నామినేషన్ కార్యక్రమాన్నికీ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవా లని ఆయన అన్నారు.ఉదయం నుంచి..సాయంత్రం ఐదు గంటల వరకు పో లింగ్ నామినేషన్ కేంద్రాలకు వచ్చిన వారిని మాత్రమే అనుమతించాలని..నా మినేషన్ పత్రాలతో పాటు గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పించిన అభ్యర్థుల దరఖా స్తులను అంగీకరించాలని ఆయన అన్నారు.నామినేషన్ వేసేందుకు వచ్చే అ భ్య ర్థులకు ఎవరైనా ఎలాంటి ఇబ్బందులు కలిగించిన వారిపై చట్టరీత్య చర్య లు తీసుకోవాలని ఆయన అన్నారు.నామినేషన్ ప్రక్రియ శాంతియుతంగా జ రగా లని ఆయన అధికారులను కోరారు.ఆయన వెంట డిఎల్ పివో, విజయలక్ష్మి, తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీఈఓ జీవీఎస్ నారాయ ణ, రెవెన్యూ ఆర్ ఐ శ్రీనివాసరావు,సూపరిండెంట్ తుమ్మలపల్లి కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు గోపి,కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సామాజి మాద్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ యయాతి రాజు హెచ్చరిం చారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో ప్రత్యర్థులపై రెచ్చ గొట్టే వ్యాఖ్యలు పోస్టులు పెట్టకూడదన్నారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏదైనా ఇతరులకు హాని కలిగించే పోస్టులు షేర్ చేసిన నేరంగా పరిగణించి గ్రూప్ అడ్మిన్‌కూడా బాధ్యులనుగా చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కనుక సోషల్ మీడియా లో ప్రచారం చేసే వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ సూచించారు.ప్రస్తుతానికి సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న వాటిపైప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అదే విధంగా గ్రామాల్లో గొలుసుకట్టు దుకాణాలునిర్వహించే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు వివరించారు.

## పాఠశాలల పరిసరాలు ఆరోగ్యవంతంగా ఉండాలి



**అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

విద్యార్థులను తీర్చిదిద్దే పాఠశాల ఆవరణ ప్రాంతాలు ఎల్లప్పుడూఆరోగ్యవంతంగా, ఆహ్లాదబరితంగా ఉండాలని అప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకుంటారని స్థానిక మున్సిపల్ కమీషనర్ నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పేరాయిగూడెం సమీపంలో గ ఎ1 కిడ్స్ ప్రైవేట్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు విద్య నిబంధనలు పాటించాలని లేని యెడల సంబంధిత సంస్థల గుర్తింపును రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## దమ్మపేట మండలంలో మొట్టమొదటి ఏకగ్రీవం

**దమ్మపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



దమ్మపేట మండలంలో మొట్టమొదటి ఏకగ్రీవంగా మొద్దులగూడెం పంచాయతీనమోదుకాబడిరది. కాంగ్రెస్ పార్టీ, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులుజారే ఆదినారాయణ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలని గ్రామ స్వరాజ్యం కోస గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలు, పెద్దలందరూ ఏకమై పంచాయతీని మరింత అభివృద్ధి పరచడానికి ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పారీ నుండి బేతం రుక్మిణిని సర్పంచ్‌గా మొద్దులగూడెం పంచాయితీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# వీధుల్లో నిశ్శబ్దం..ఫోన్ లో ప్రచారం

**సోషల్ మీడియాలో యువత దండయాత్ర..**
**పోస్టర్లు తగ్గాయి**
**..స్టేటస్‌లే మా ట్లాడుతున్నాయి.**

ఏన్కూరు,డిసెంబర్ 02, ప్రభాతవార్త

:మండలంలో ఈసారి సర్పంచ్ ఎన్నికల వాతావరణము పూర్తిగా నూతన రూ పం దాల్చింది.మండలంలో 21 గ్రామాలన్నీ ప్రచార శైలిలో పెద్ద మార్పును చ విచూస్తున్నాయి.గోడ మీద పోస్టర్లు..వీధుల్లో మైక్ సెట్ ర్యాలీలు.బృందాలతో తిరిగే పాత తరహా ప్రచార శబ్దము ఇప్పుడవి ఎక్కడ కనిపించవు.గ్రామాలలో ప్రచారం దిగివచ్చి వీధులలో ఆగిపోయినా..సోషల్ మీడియా వేదిక మాత్రం క్ష ణం నిమిషం ఆగడం లేదు.గ్రామాలలో ప్రచార రంగం పూర్తిగా యువత చేతు ల్లోకి వెళ్లిపోయింది.ప్రతి ఫోన్ ఒక ప్రచార ఆయుధంగా మారిపోయింది.తమ కు నచ్చిన నాయకుడి పనులను గుర్తుచేస్తూ యువత వాట్సప్..గ్రూపుల్లో..ఫే స్ బుక్ లో..షార్ట్ వీడియోల ఉగ్రరూపములో భారీ డైలాగులను విర జిమ్ముతు న్నారు.అభివృద్ధి అంటే మా నాయకుడే..బిర్యానీకీ కాదు..పని చేసే వారికి ఓ టు అంటూ ప్రచారం చేస్తున్న గ్రామాలలో



చక్కర్లు కొడుతుంది.ఈదృశ్యం చూ స్తుంటే..ఈసారి రాజకీయం వీధులలో కాదు..ఫోన్ లోనే జరుగుతున్నదన్న ని జం స్పష్టంగా కనబడుతుంది.కార్యకర్తల కోసం ఎదురుచూసే రోజులు పోయా యి.గతంలో నాయకులు వద్ద కార్యకర్తలను సమీకరించాలంటే పెద్ద కష్టాలే క నిపించేవి.యువత ఆకర్షణ లేకుంటే ప్రచారం నిలిచిపోవలసిన పరిస్థితి ఏర్ప డేది.కానీ ఇప్పుడు జన సమీకరణమే మారిపోయింది.చేతిలో ఫోను ఉన్నంత వరకు ప్రతి యువకుడే కార్యకర్త.వారే ప్రచారం చేస్తారు.వారే వీడియోలు త యారు చేస్తారు.వారే షేర్ చేస్తారు.ఒకే రీల్..ఒకే స్టేటస్..ఒకే డైలాగు..ఊరు నుంచి ఊరికి పది నిమిషాలలో వ్యాప్తి చెందుతుంది.21 గ్రామాలు ఒకే దృశ్యం..మండలం మొత్తంలో ఒకే రిపోర్ట్ వినిపిస్తుంది.సోషల్ మీడియా పిడుగు వేగం తో ప్రచారం సాగుతుంది.ఎవరు ఏ నాయకుడికి మద్దతు ఇస్తున్నారో గ్రూపు ల్లో పడే సందేశాలే చెబుతున్నాయి.ఊరి సభలు తగ్గినా..ఆన్ లైన్ చర్చలు పె రిగాయి.వాల్ పోస్టర్లు తగ్గినా..స్టేటస్ పోస్టర్లు ఊరిని నింపేశాయి.ఈసారి ఎన్నికలలో నిర్ణయాత్మక శక్తి..యువతే.పాత తరహా ప్రచార వెనుక్కు తగ్గి..కొత్త తరహా ప్రచారం ముందుకు దూసుకె ళ్తున్న మండలంలో యువతే ప్రధాన శక్తిగా ఎదిగింది..ఈ గ్రామంలోనూ ఇదే మాట వినిపిస్తుంది.ఈసారి ప్రచారం సోషల్ మీడియాలో ఎంత బలంగా నడు స్తుందో..ఈ ఎన్నికల వేడి కూడా అంతకంతకూ పెరుగుతుందని చెప్పవచ్చు.మహిళల ఓట్లు కీలకం..అయితే యువత ఇంత వేగంగా సోషల్ మీడియాలో తమ నాయకుడి పై అ భిమానాన్ని చాటేలా ప్రచారం చేస్తున్నప్పటికీ మండలంలో మహిళా ఓట్లు కీ లకంగా మారనున్నాయి.నాడు ప్రచారం చేస్తూ..ఇంటింటికి వెళ్లి..గడప గడప కి తమ గోడును వినిపిస్తూ తాము చేసే పనిని చెబుతూ మహిళలను ఓట్లు అడిగేవారు.ఇప్పుడు ఆ తరహా లేకపోవడంతో..మహిళల ఓట్లు ఏ వైపు మొ గ్గ చూపుతాయో వారే గెలిచేలా మండలంలో వినిపిస్తుంది.

## కాంగ్రెస్ పార్టీ బీసీలు నమ్మించి మోసం చేసింది

**పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ గుణపాఠం చెప్పాలి**
**42 బీసీ అభ్యర్థులు కేటాయించి శ్వేత పత్రం విడుదల చేయాలి**
**బిఆర్ఎస్ అభ్యర్థులను బెదిరిస్తున్నారు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు**

వైరా రూరల్ డిసెంబర్ 2 (ప్రభాత వార్త )

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు, రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ రావు తీవ్రంగా విమర్శించారు వైరా మండలం కేజీ సిరిపురం కామి నేని శ్రీనివాసరావు నివాసంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఖమ్మం జిల్లాకు వచ్చి నన్ను సార్లుముఖ్యమంత్రిప్రోగ్రాంకిఖర్చుయినంత మందం కూడా రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా అభివృద్ధి కి కేటాయించలేదుఅని, “బీసీలకు న్యాయం చేసినట్లు గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లాలో కేవలం 9 రిజర్వేషన్ లు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కేటాయించటం ఏం న్యాయం ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా జరగాలని, అయితే అధికార కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోందని తాతా మధుసూదన్ తీవ్రస్థాయిలో విమర్శించారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జరుగుతుండగా, కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనుకున్న చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేసి, పార్టీమార్పించడందౌర్భాగ్యమన్నారుఎన్నికల్లో విజయం కోసం అధికారపార్టీస్థానికసంస్థలప్రజాప్రతినిధులపై ఒత్తిడి తీసుకురావడం, నామినేషన్లు విత్‌డ్రా చేయాలని బెదిరించడం వంటివి గతంలో ఎన్నడూ జరగలేదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. కామారెడ్డిలో 42 బీసీ రిజర్వేషన్లు ఇస్తామని డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లాలో కేవలం 9 రిజర్వేషన్లు మాత్రమే ఇచ్చి బీసీలను మోసం చేసిందని మండిపడ్డారు.ఈ జిల్లాలో అత్యధిక బీసీ జనాభా ఉన్న రఘునాధపాలెం (వ్యవసాయ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం),తిరుమలాయపాలెం (రెవెన్యూ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం) వంటి మండలాల్లో బీసీలకు ఖిజీరోఖి రిజర్వేషన్లు ఇచ్చారు. ఇది బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నచిత్తశుద్ధినితెలియజేస్తోంది, అని అన్నారు.దమ్ముంటే 42 బీసీ అభ్యర్థులకు టికెట్లు కేటాయించి శ్వేతపత్రం విడుదల చేయాలని మంత్రులను డిమాండ్



చేశారు.ప్రభుత్వ వైఫల్యం, రుణమాఫీ, కౌలు రైతులకు భరోసా లేకపోవడం వంటి కారణాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, దీనికి జిల్లా మంత్రులు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.పత్తికి కనీస మద్దతు ధర (లీఖీశి) లేక రైతులు రూ. 6,000 కూడా కొనడం లేదని, మార్కెట్లపై మంత్రులకు నియంత్రణ లేకపోవడం దారుణమన్నారు.కాంగ్రెస్ పార్టీ నైజాన్ని, మోసాలను ప్రజలందరూ అర్థం చేసుకుని, బీసీలను, రైతులను, మహిళలను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావ్ మాజీ వార్డ్ కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదినేని దుర్గాప్రసాద్ దొంతిబోయిన వెంకటేశ్వర్లు ఆ దూరి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి ఎన్నికల మూడో విడత నామినేషన్లు షురూ.

ఏన్కూరు,డిసెంబర్ 02, ప్రభాతవార్త

:రాష్ట్రములో మూడోవ విడతలో 182 మండలాల్లోని 4,159 గ్రామపంచాయతీలు..36,452 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి. వార్డులు..పంచాయతీల ఓటర్ జాబితా ప్రచురణ..ఉదయం పదిన్నర గంటల నుంచి సాయంత్రం ఐ దు గంటల వరకు నామినేషన్ల స్వీకరణ..గ్రామములోని సభ్యుడు సర్పంచ్ కు..వార్డులోని సభ్యుడు వార్డు సభ్యులకు అర్హులు..ఖమ్మం జిల్లాలోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా..మూడోవ విడతలో నామినేషన్లు స్వీకరిం చేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.వార్డులు..పంచాయితీల వారీగా ఓటరు జాబితా నామినేషన్ల దాఖలు కేంద్రాలలో ప్రచురిస్తారు.ఉద యం 10:30 గంటల నుంచి..సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ లు స్వీకరిస్తారు.సర్పంచ్ పదవి కోసం అభ్యర్థిని ప్రతిపాదించే వ్యక్తి..సంబం ధిత గ్రామ పంచాయతీలోని ఒక వార్డులో ఓటరుగా నమోదు ఉండాలి.గ్రామ పంచాయతీ వార్డు నెంబర్ కోసం పోటీ చేయు అభ్యర్థి ప్రతిపాదించే వ్యక్తి.. సంబంధిత వార్డులోనే ఓటర్ గా నమోదు అయి ఉండాలి.ఏన్కూరు మండ లంలో ఇరవై ఒక్క గ్రామ పంచాయతీలకు నేటి నుంచి(బుధవారం) మూడో విడత నామినేషన్ల స్వీకరణను అధికారులు చేపట్టనున్నారు. మండలంలో 2 1 గ్రామ పంచాయతీలలో.. సర్పంచ్..ఉపసర్పంచ్..మొత్తం178వార్డులకు నా మినేషన్లు స్వీకరించనున్నారు.ఉదయం10:30 నుంచి..సాయంత్రం 5:00గం టల వరకు మూడు రోజులపాటు ఐదో తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తా రు.అందుకోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేపట్టింది.ఆతరువాత రోజు ఆరవ తేదీ..ఏడవ తేదీ నామినేషన్ల పరిశీలన.. వినతుల స్వీకరణ ఉంటుం ది ఎనిమిదోవ తేదీన అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరిస్తారు.నామినేషన్ ఉపసంహరణకు డిసెంబర్ 9వ తేదీన ఉంటుంది.




## సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తాత మధు

వైరా టౌన్ డిసెంబర్ 2 (ప్రభాతవార్త )



వైరా సుందరయ్య నగర్ లో అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందిన కీ: శే చింతనిప్పు సుధాకర్ చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులుఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో కట్టా కృష్ణార్జునరావు మద్దెల రవి,వనమా విశ్వేశ్వరరావు దొంతెబోయినవెంకటేశ్వర్లు,మాదినేని దుర్గాప్రసాద్ , ఎదునురి శ్రీనివాస్ రావు, అదూరి ప్రేమ్ కుమార్, నందిగామ మనోహర్ పాల్గొన్నారు..

## ఉచిత చేప పిల్లలు విడుద ల

వైరా టౌన్ డిసెంబర్ 2 (ప్రభాతవార్త )



వైరా రిజర్వాయర్ లో , 20.12.25 నాడున ప్రభుత్వం ద్వారా ఇచ్చే ఉచిత చేప పిల్లలు. 8 5 5. 0 0 0. జిల్లా మత్స్యశాఖ అధికారి జి శివప్రసాద్ విడుదల చేశారు ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈ శ్రీ వెంకట రామ సంఘ అధ్యక్షులు షేక్ రహీం కార్యదర్శి షేక్ రహం ఉపాధ్యక్షుడు సైదులు మరియు పాలకవర్గ సభ్యులు జాయిన్ మియా వద్దండసాహెబ్ నాగరత్నం రామారావు చాందినీయ మరియు సంఘ సభ్యులు మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పంట నమోదు ను పరిశీలించిన

వైరా రూరల్ డిసెంబర్ 2 (ప్రభాతవార్త )



వైరా మండలం అష్టగుర్తి గ్రామంలో పంట నమోదును క్షేత్రస్థాయిలో జిల్లా వ్యవసాయ అధికారి డి ఏ ఓ దనసరి పుల్లయ్య మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్ మంగళవారంపరిశీలించారు మొక్కజొన్న రైతులతో వారు మాట్లాడుతూ అగ్రిమెంట్ లేకుండా విత్తన మొక్కజొన్న సాగు చేయకూడదని కంపెనీ నుండి తప్పనిసరిగా అగ్రిమెంట్ తీసుకోవాలని వారు సూచించారు వరి కోత కోసిన పొలాలను వారు సందర్శించి పలు సూచనలు చేశారు రైతులు వరి కోత చేపట్టిన తర్వాత వరి కొయ్యలను కాల్చువద్దని కోసిన తర్వాత నీరు పెట్టి కలియదున్నాలని వివరించారు వారి వెంట ఏ డి ఏ టి కరుణశ్రీ గొల్లపూడి ఏఈఓ ఏ వాసంతి రైతులు వెంపటి నాగేశ్వరరావు తాళ్ల శ్రీనివాసరావు పయ్యావుల హరి పాల్గొన్నారు

## హైకోర్టు స్టే ఆర్డర్ తో నిలిచిపోయిన నాలుగు గ్రామపంచాయతీల ఎన్నికలు.

ఏన్కూరు,డిసెంబర్ 02, ప్రభాత వార్త

ఏనుకూరు గ్రామపంచాయతీతో పాటు అరికాలపాడు..నాచారం..జన్నారం..గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలు హైకో ర్టు స్టే ఆర్డర్ తో ఆగిపోయాయి.69 ఏళ్ల క్రితం ఏన్కూరు గ్రామపంచాయతీకి మొదటి సర్పంచ్ గా గ్రామస్తులు ఎన్నుకున్నారు.2025 డిసెంబర్ నెలలో జరి గే సాధారణ స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికలకు ఏన్కూరు గ్రామపం చాయతీ తోపాటు మరో మూడు గ్రామపంచాయతీలకు సాధారణ జనరల్ అభ్యర్థులుగా సర్పంచిగా పోటీలో నిలిచే విధంగా ఉండాలని కొందరు హైకో ర్టుకు వెళ్లడంతో.. హైకోర్టు స్టే ఆర్డర్ తో గ్రామపంచాయతీ ఎన్నికలకు..ఎన్నికల కమిషనర్ నిలుపుదల చేసిన సంగతి తెలిసిందే.దీంతో ఆ నాలుగు గ్రామ పంచాయతీలలో ఎలాంటి సందడి వాతావరణం లేదు.

# సత్తుపల్లి మండల ఓటర్లు 36,160 మంది

### గ్రామపంచాయతీలు వారీగా ఓటర్లు

**సత్తుపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికలు మూడవ దశ నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుండి ప్రారంభం కావడంతో సత్తుపల్లి మండలంలో 21 గ్రామ పంచాయతీల గాను ఏడు క్లస్టర్లను ఏర్పాటు చేసి అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాలను సేకరించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏడు క్లస్టర్లో కు సంబంధించిన ఎన్నికల నామినేషన్ల పత్రాలను రిటర్నింగ్ అధికారులకు (ఆర్ ఓ లు) ఎంపిడివో సిహెచ్ నాగేశ్వరరావు, ఎంపీఓ జోష్ణాదేవి లుఎన్నికల సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈనెల 17వ తేదీన జరగనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ ల వార్డు సభ్యుల ఎన్నికలకు మండలంలోని 36వేల 160 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పురుషుల కన్నా మండలంలో మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నారు.పంచాయతీలు వారిగా ఓటర్లు వివరాలు.....మండలంలో 21 గ్రామపంచాయతీలలో పంచాయతీలు వారిగా ఓటర్ల సంఖ్య ఈవిధంగా ఉన్నారు. మండలంలో అత్యధికంగా కాకర్లపల్లి గ్రామపంచాయతీలో 3579 ఓట్లు ఉండగా అతి స్వల్పంగా రేగళ్లపాడు గ్రామపంచాయతీలో 467 మంది ఓటర్లు ఉన్నారు.బెతుపల్లి పంచాయతీలో 2344 మంది ఓటర్ల గాను, మహిళా ఓటర్లు 11 97, పురుష ఓటర్లు 1147 మంది, బుగ్గపాడు పంచాయతీలో2001 మంది ఓటర్లకు గాను మహిళా ఓటర్లు1046, పురుష ఓటర్లు955 మంది ఉన్నారు, చెరుకుపల్లిపంచాయతీలో1016 మంది ఓటర్ల గాను మహిళా ఓటర్లు519, పురుష ఓటర్లు 496 మంది ఉన్నారు. గంగారం పంచాయతీ లో 3532 మంది ఓటర్లు, మహిళా ఓటర్ల సంఖ్య 1831 మంది, పురుష ఓటర్లు 1701 మంది, గౌరి గూడెం పంచాయతీలో 821 మంది ఓటర్లు, గాను మహిళా ఓటర్లు 429 ,పురుషు ఓటర్లు 392 మంది ఉన్నారు. కాకర్లపల్లి పంచాయతీలో3579 గాను మహిళా ఓటర్లు1855 మంది, పురుష ఓటర్లు 1724 మంది. కిష్టాపురం పంచాయతీలో 1612 మంది ఓటర్లకు గాను మహిళా ఓటర్ల 812 మంది పురుష ఓటర్లు 800 మంది ఉన్నారు. కిష్టారం గ్రామపంచాయతీలో 2971 మంది గాను మహిళా ఓటర్లు 1519 పురుష ఓటర్లు 1452 మంది ఉన్నారు. కొత్తూరు పంచాయతీలో 1094 మంది గాను మహిళా ఓటర్లు 588, పురుషు ఓటర్లు 506 మంది ఉన్నారు. నారాయణపురం పంచాయతీలో 1255 మందికి గాను మహిళా ఓటర్లు 658, పురుషువాటర్లు 597 మంది ఉన్నారు. పాగల్ గూడెం పంచాయతీలో 920 మందికి గాను, మహిళా ఓటర్లు 471, పురుష ఓటర్లు 449 మంది ఉన్నారు. రామ గోవిందాపురం పంచాయతీలో 777 మంది గాను మహిళా ఓటర్లు 401 పురుష ఓటర్లు 376 మంది ఉన్నారు. రామానగరం పంచాయతీలో 1651 మంది ఓటర్లకు గాను మహిళా ఓటర్లు 844, పురుష ఓటర్లు 807 మంది, రేజర్ల పంచాయతీలో 3141 మంది గాను మహిళా ఓటర్లు 1654, పురుష వాటర్లు 1487 మంది, సదాశివుని పాలెం పంచాయతీలో 13 26, మంది గాను మహిళా ఓటర్లు 683 పురుష ఓటర్లు 643 మంది, సిద్దారం పంచాయితీలో 14 31, మంది గాను మహిళా ఓటర్లు 742, పురుషు ఓటర్లు 689 మంది, తాళ్లమడ పంచాయతీలు 754 మంది గాను మహిళా ఓటర్లు 380 పురుషు ఓటర్లు 374 మంది, తుంబూరు పంచాయతీలో 2219 మంది గాను మహిళా ఓటర్లు 11 58, పురుష ఓటర్లు10 61 మంది, రుద్రాక్ష పల్లి పంచాయతీలో 2428 మందికి గాను మహిళా ఓటర్లు12 64 పురుష ఓటర్లు 11 64 మంది, రే గళ్ళపాడు పంచాయతీలో 467 మందికి గాను మహిళా ఓటర్లు 251 పురుష ఓటర్లు 216 మంది, యాతాల కుంట పంచాయతీలో 821 మంది గాను మహిళా ఓటర్లు 433 పురుష ఓటర్లు388 మంది ఉన్నారు.

# సర్కారు బడులకు ఆదర్శం... మద్రిపల్లి గూడెం కిచెన్ గార్డెన్

- **పూల సాగుతో పార్కును తలపిస్తున్న స్కూల్ మైదానం**
- **ప్రకృతి సోయగంతో పాటు ఆదాయం**
- **ఉపాధ్యాయుల కృషితో విద్యార్థులకు అందుతున్న పౌష్టికాహారం**

కమలాపూర్, ప్రభాత వార్త:






ఒకవైపు చుక్కలంటుతున్న కాయగూరలు, ఆకు కూరల ధరలు... మరోవైపు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం కోసం అరాకొరగా అందిస్తున్న నిధులు వెరసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందడం నామమాత్రమవుతోంది. అయితే ప్రభుత్వ పాఠశాలల్లోని ఖాళీ స్థలాలను వినియోగించి కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలను కమలాపూర్ మండలంలోని మద్రిపల్లి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆచరణలో పెట్టి ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులు 80 మందికి వారానికి రెండు రోజుల పాటు పౌష్టికాహారం అందిస్తున్నారు. మద్రిపల్లిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విశాలమైన ఆటస్థలం కలిగి ఉంది. ఈ విద్యా సంవత్సరం నుండే మొదట ఐదు గుంటల స్థలంతో ప్రారంభించి ప్రస్తుతం ఒక ఎకరం స్థలంలో వివిధ ఆకు కూరలు, కాయగూరలు, పూలు సాగు చేస్తున్నారు.

#### ✸ ఉపాధి హామీ దన్ను...

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏదైనా సంస్థలో వేయి మొక్కలు పెంచితే ఒక వాచర్ ను నియమించుకునే వెసులుబాటు ఉండటంతో ఈ పథకాన్ని వర్తింపజేసి పాఠశాల ఖాళీ స్థలంలో ఆకు కూరలు పాలకూర, సుక్క కూర, బచ్చల కూర, గోంగూర, కాయగూరలు బెండ, వంకాయ, అలసంద, చిక్కుడు సాగు చేస్తున్నారు. బంతి, మందార, గులాబీ, మల్లె, పారిజాతం, సంపెంగ వంటి పూల చెట్లు పెంచుతున్నారు. కిచెన్ గార్డెన్ నుంచి అప్పుడే కోసిన ఆకు కూరలు, పప్పులలో, కాయ గూరలు సాంబారు లో వేయడానికి వినియోగిస్తున్నారు.

#### ✸ అటు సాగు... ఇటు ప్రయోగాత్మక బోధన...

పాఠశాల విద్యార్థులకు సులువుగా గణితం బోధించడానికి త్రిభుజం, చతురస్రం, దీర్ఘ చతురస్రం ఆకారాల్లో మడులు తయారు చేసి అందులో ఆకు కూరలు సాగు చేయడం అలాగే త్రిభుజం, చతురస్రం ఎలా ఉంటాయో అవగాహన కల్పిస్తున్నారు.

#### ✸ బంతి పూలతో రూ. 2 వేలు...

బంతి, మందార పూలతో పాటు అన్ని రకాల పూలను పెంచుతుండడంతో అవి ఏపుగా పెరిగి స్కూల్ గ్రౌండ్ ఒక పార్కులోకి వెళ్ళిన అనుభూతిని కలిగిస్తోంది. పాఠశాల మైదానంలో రక రకాల పూల మొక్కల సాగు కోసం వాటి నారు కొరకు పదిహేను వందల రూపాయల ఖర్చు చేసిన ఉపాధ్యాయులు ప్రతి వారం బంతి పూలు విక్రయించడం ద్వారా ఇప్పటి వరకు రెండు వేల ఆదాయం లభించిందని, ఉద్యానవనం ఇంచార్జి, ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎన్. శ్రీనివాస్ తెలిపారు. వచ్చే జూన్ నెల నుండి ఔషధ మొక్కలను పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయుడు కె. రాజేశ్వర్ తెలిపారు. తమ పాఠశాలలోని స్థలం కొంత లోతట్టు ప్రాంతంలో వుందని, ఆ స్థలంలో మొరం పోయిస్తే కిచెన్ గార్డెన్ ను మరింత అభివృద్ధి చేయడంతో పాటు ఔషధ మొక్కలు పెంచుతామని తెలిపారు.

#### ✸ గ్రామ పంచాయతీ ప్రోత్సాహం..

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కిచెన్ గార్డెన్ కోసం గ్రామ పంచాయతీ కూడా తన వంతు పాత్రగా కొన్ని సిమెంట్ స్థంబాలు సమకూర్చడం, నర్సరీ నుంచి పూల మొక్కలు పంపిణీ చేశామని పంచాయతీ కార్యదర్శి మారపాక శరత్ తెలిపారు.

#### ✸ అధికారుల అభినందనలు...

మద్రిపల్లి గూడెం ఉన్నత పాఠశాలలోని కిచెన్ గార్డెన్, పూల సాగును సందర్శించిన ఎంపిడివో గుండె బాబు, ఎంపివో చేతన్ రెడ్డి, ఉపాధ్యాయుల కృషిని, సంక ల్పాన్ని అభినందించారు. మండ లంలోని ఇతర పాఠశాలల్లో కూడా ఇదే పద్ధతిలో కిచెన్ గార్డెన్ లను అభివృద్ధి చేసి పిల్లలకు పౌష్టి కాహారం అందించాలని కోరారు.




### రెవెన్యూ జిపిఓల నూతన కమిటీ ఎన్నిక

**పెనుబల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**





మండలంలోని రెవెన్యూ జిపిఓల నూతన కమిటీ ఎన్నిక సోమవారం పెను బల్లి తహశీల్దార్ కార్యాల యంలో జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా బానోతు రవి, నేరేటి శారద ఎన్నిక య్యారు. సభ్యులుగా తాటి నాగరాజు, ఎస్.కె నాగులమీరా, తేనె బేబీ, మేకల ప్రవీణ్ లను కమిటీ లో ఎన్నుకున్నారు.

### మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు

**పెనుబల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కోడ్ అమల్లో వున్నా అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్న పెనుబల్లి గ్రామానికి చెందిన జిల్లెల్ల నరేష్, తండ్రి రామారావు పెనుబల్లి గ్రామం అను అతను వద్ద నుండి 44 మంది బాటిల్లు స్వాధీనం చేసుకొని సదరు నరేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

### కామయ్యపాలెంలో 4నుండి శ్రీ దత్తాత్రేయ నవరాత్రి బ్రహ్మోత్సవాలు

**సత్తుపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త**



తెలంగాణ, ఆంధ్ర, సరిహద్దు ప్రాంతంలోనిఏలూరు జిల్లా జీలుగు మిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలో కొలువైయున్న శ్రీదత్త సాయి ఆశ్రమంలో ఈనెల 4వ తేదీ మార్గశిర పౌర్ణమి నుండి 12వ తేదీ వరకు అనగాష్టమి వరకులోక కళ్యాణము విశ్వశాంతి కొరకు శ్రీ దత్తాత్రేయ నవరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ స్వామి అనఘనంద మంగళవారం తెలిపారు. ఇటీవల శ్రీ దత్తాత్రేయ సిద్ధయంత్ర సహిత నవ గురుమూర్తి సహిత నవ దత్తక్షేత్ర శిలాపాదుకాపీఠం ప్రతిష్టింపబడినది. ఈ విధంగా దత్తాత్రేయ సిద్ధయంత్రం ప్రతిష్టింపబడడం అనేది యావత్ ప్రపంచంలోనే ఇది మొట్టమొదటిసారి అని పలువురు దత్త భక్తులు అభివర్ణిస్తున్నారు. ఈ పీఠంలో మార్గశిర పౌర్ణమి అనగా డిసెంబర్ 4వ తేదీ గురువారం దత్త జయంతి నుండి డిసెంబర్ 12వ తేదీ శుక్రవారం అనఘాష్టమి వరకు లోక కళ్యాణము, విశ్వశాంతి కొరకు శ్రీ దత్తాత్రేయ నవరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు స్వామి అనఘానంద తెలిపారు. కనుక భగవత్ బంధువులందరూ తప్పకుండా ఈ కార్యక్రమాలలో విశేష సంఖ్యలో పాల్గొని శ్రీ దత్తాత్రేయ స్వామివారి సంపూర్ణ అనుగ్రహ ఆశీస్సులు పొందవలెనని కార్యక్రమ నిర్వాహకులు కోరుతున్నారు. కార్యక్రమాలలో భాగంగా చివరి రోజున అనగా డిసెంబర్ 12వ తేదీ శుక్రవారం సామూహిక అనఘా వ్రతములు రథోత్సవం కూడా నిర్వహింపబడుతాయని స్వామి అనగానంద తెలిపారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

**⬟పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పెద్దపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

# నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

## పంచాయతీల వారీగా నామినేషన్లు స్వీకరించు కేంద్రాలు

**కారేపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మూడవ విడత యందు సింగరేణి మండల వ్యాప్తంగా బుధవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. దీనికి సంబంధించి మండల అధికారులు నామినేషన్లు దాఖలా చేసే పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేశారు. సంబంధించి ఆయా పంచాయతీల పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు తీసుకునే కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు సింగరేణి మండలం లో 41 గ్రామపంచాయతీలలో నామినేషన్లు ప్రక్రియ ప్రారంభమయ్యేందుకు వీలుగా13 కేంద్రాల ద్వారా నామినేషన్లను స్వీకరించనున్నారు. మండలంలో 356 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కారేపల్లి గ్రామపంచాయతీ నందు సింగరేణి అప్పాయిగూడెం పంచాయతీలకు సంబంధించి నామినేషన్లను డిసెంబర్ మూడో తేదీ నుండి స్వీకరించనున్నారు. అదేవిధంగా గేటు కారేపల్లి గ్రామ పంచాయతీ నందు గేట్ కారేపల్లి దుబ్బ తండా రేకులగూడెం, కొత్త కమలాపురం గ్రామపంచాయతీ నందు కొత్త కమలాపురం పాత కమలాపురం గంగారం తండా పంచాయతీలకు సంబంధించి వార్డు మెంబర్లు సర్పంచ్ల నామినేషన్ పత్రాలను దాఖలా చేయవచ్చు. పేరుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పేరుపల్లి సూర్య తండా రావోజి తండా, మాదారం పంచాయతీ కార్యాలయంలో మాదారం కొత్త తండా మంగళ్ తండా మంగల్ తండా గుంపెల్లగుడెం పంచాయతీలు, భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ నందు భాగ్యనగర్ తండా గుట్ట కింద గుంపు పోలంపల్లి పంచాయతీల కు చెందిన అభ్యర్థులు నామినేషన్లు వేయవచ్చు. సీతారాంపురం గ్రామపంచాయతీ కార్యాలయం లో ఉసిరికాయలపల్లి సీతారాంపురం చిన్నమడింపల్లి తొడిదలగుడెం పంచాయతీలు కోమట్ల గూడెం గ్రామపంచాయతీ నందు కోమట్ల గూడెం గాదెపాడు కొమ్ముగూడెం పంచాయతీలకు చెందిన పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లను స్వీకరిస్తారు. అదేవిధంగా మాణిక్యారం గ్రామపంచాయతీ కార్యాలయం మాణిక్యారం ఎర్రబోడు మట్ల గూడెం పంచాయతీలు, విశ్వనాథపల్లి పంచాయతీ కార్యాలయం లో విశ్వనాథపల్లి భజ్జ తండా గిద్ద వారి గూడెం వెంకటయ్య తండా పంచాయతీలు, రేలకాయల పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో రేలకాయలపల్లి గేటు రేలకాయలపల్లి జైత్రం తండా. పంచాయతీల లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు స్వీకరిస్తారు. అదేవిధంగా చీమలపాడు పాడు పంచాయతీ కార్యాలయం చీమలపాడు బోటి తండా నాను నగర్ తండా పంచాయతీలు, బాజు మళ్ళాయి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బాజిమ లాయిగూడెం. పాటి మీద గుంపు టేకులగూడెం గ్రామపంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు సర్పంచులు తమ నామినేషన్లను దాఖల చేయాల్సి ఉంటుందన్నారు.




## సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి



**కూసుమంచి, డిసెంబర్ 2 (ప్రభాతవార్త) :**

ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కూసుమంచి ఎంపీడీవో తాటిపాముల జశ్వంత్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఆఖరిరోజు ఆయన మండలంలోని కూసుమంచి, కిష్టాపురం, చౌటపల్లి, గైగొళ్లపల్లి, నరసింహులగూడెం లలో నిర్వహిస్తున్న కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పోటీదారులనుంచి నామినేషన్ పత్రాలు స్వీకరించాలన్నారు. ఆదిశగా ఆర్ఓలు, ఏఆర్ఓలు సమన్వయం చేసుకుని స్వీకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి, డేటా ఎంట్రీ సిబ్బంది అందరూ కలిసికట్టుగా నామినేషన్ల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. పోటీదారులు సంబంధిత కేంద్రాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటిపన్ను చెల్లించేందుకు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నారు. ఎక్కడ ఏ లోపం జరగకుండా ఎన్నికల సంఘం నియమావళిననుసరించి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ఇప్పటివరకు ఎక్కడకూడా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు నీరజ, నాగరాజు, రాజశేఖర్, చంటి, పాషా, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు పరచండి కాంగ్రెస్ కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు..

**నేరేడుచర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త**

ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 85 లక్షల మహిళలకు నెలకు 2500, వృద్ధులకు 4000 పెన్షన్ అమలు కావడం లేదని అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల కోడ్ నుఉల్లంఘిస్తూ ప్రభుత్వ వాహనాలలో, హెలిక్యాప్టర్లలో తిరుగుతూ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారని పత్రికలలో, టీవీలలో పెద్ద పెద్ద అక్షరాలతో వస్తున్నప్పటికీ ఎన్నికల కమీషన్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరస్తుందని విమర్శించారు. చిన్న చిన్న విషయాలను విమర్శించే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లు ముఖ్యమంత్రి ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తున్నప్పటికీ స్పందించకపోవడం గమనిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్, బిజేపీ కుమ్మక్కయినట్లు ఉందని విమర్శించారు, ఈ



విషయంపై కేంద్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటీవల ఎన్నికలు జరిగిన జుబ్లీహిల్స్ కూడా దొంగ ఓట్లు చాలా ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిరూపించినప్పటికీ ఎన్నికల కమీషన్ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో ఎదురు దెబ్బతగులుతుందనే భయంతనే సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల వారిగా ప్రచారం చేస్తున్నారని, గతంలోకు ఎన్నడూ కూడా స్థానిక ఎన్నికల్లో సీఎం ప్రచారం చెయ్యలేదని అన్నారు. బీసీల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ చివరికి బీసీలనే మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో 12,753 గ్రామ పంచాయతీలు ఉండగా ఎస్సీలకు 17శాతం, ఎస్టీలకు 10శాతం, బీసీలకు 28శాతం మాత్రమే కేటాయించారని అన్నారు. అలెక్కన చూసిన బీసీలకు సుమారు 8వేల గ్రామ పంచాయతీలు కేటాయించాల్సి ఉండగా కేవలం 2116 గ్రామ పంచాయతీలను మాత్రమే కేటాయించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సక్రమంగా ఎక్కడ అమలవుతున్నాయో చేపించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిపించుకోవడం కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక సైనికుడిలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో బి ఆర్ఎ ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురుష్ బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ళ జయబాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, యల్లబోయిన లింగయ్య, మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ,నాయకులు కే. ఎల్. ఎన్ రెడ్డి, రాములు, ఇనపాల పిచ్చిరెడ్డి, సుదర్శన్, శ్రీరామ్మూర్తి, సైదిరెడ్డి, శ్రీను, జెట్టి వెంకన్న, కొణతంలబ్బిరెడ్డి, ఇంజమూరు రాజేశ్ తదితరుల ఉన్నారు.

## కోరట్లగూడెం సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన బిఆర్ఎస్ అభ్యర్థి మమత



**నేలకొండపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**

కోరట్లగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి మిత్రపక్షాలైన సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, బిజెపి పార్టీలు బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి దేగల మమత మంగళవారం కోనాయిగూడెంలో ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసిన కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు గ్రామంలోని ఎనిమిది వార్డులకు గాను సిపిఎం 3, తెలుగుదేశం 2, మరో 3 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరట్లగూడెం గ్రామం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి నామినేషన్ సెంటర్ కోనాయిగూడెంకు చేరుకున్నారు. అనంతరం గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించి తమ పార్టీలు బలిపర్చిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు బచ్చలకూరి శ్రీనివాసరావు, మంకెనపల్లి రాము, వెంకటేశ్వరరావు, దేగల నరసింహారావు, వాసంశెట్టి వెంకట్రామయ్య, యాకూబ్, గురజాల ఉపేందర్ రావు, గాదే వెంకటేశ్వర్లు, మంకెనపల్లి ధనకోటి, దేగల హరిప్రసాద్, మీసాల విజయ్, గుండా పై రమేష్, గుండా రామ్మూర్తి, వాసంశెట్టి శ్రీను, సిరికొండ వెంకటరావమ్మ, మారుతి వెంకటేశ్వర్లు, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, బచ్చలకూరి నాగేశ్వరరావు, బచ్చలకూరి ఉప్పలమ్మ, మల్లూరి చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నకు జై అంటున్న జనం...

**నియోజకవర్గంలో మధ్యాహ్నం ఒంటిగంట తరువాతే మద్యం అమ్మకాలు**

**సాయంత్రం 6 తరువాతనే పర్మిట్ రూంలు**

**ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆదేశాలు అమలు**

**చండూరు, 2డిసెంబర్,ప్రభాతవార్త:**

ప్రజలను ఆర్థికంగా,ఆరోగ్యపరంగా చిన్నాభిన్నం చేస్తున్న మద్యం,అధిక తాగుడుకు కళ్లెం వేయడానికి,మద్యాన్ని నియంత్రించాలనే ఉద్దేశంతో వైన్స్‌ల గురించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తీసుకున్న కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి.మద్యం షాపుల యజమానులు ఎమ్మెల్యే ఆదేశాలమేరకు నేటినుండి కొత్త నిబంధనలు పాటిస్తున్నారు. మద్యాహ్నం ఒంట ిగంట తరువతే వైన్స్‌లను ఓపెన్ చేయనున్నారు. సాయంత్రం 6గంటల తరువాతే పర్మిట్ రూంలను అనుమతించ నున్నారు .తాగుడుకు బానిసై ఎవరూ చనిపోవద్దన్నదే తన ఆశయంగా మద్యం షాపులకు సమయపాలన ఇస్తూ,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని నిత్యం ప్రజల గురించి ఆలోచించే మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మద్యం షాపులకు కొత్తగా టెండర్లు వేసే సందర్భంలోనే నియోజకవర్గవ్యాప్తంగా మద్యం షాపులు దక్కించుకునే యజమానులకు పలు సూచనలు చేశారు. బెల్టు షాపులను నిర్వహించవద్దని, సిండికేట్



అవ్వవద్దని,ఊరి బయటే మద్యం విక్రయాలు జరపాలని,పర్మిట్ రూంలకు అనుమతించవద్దని అన్నారు.మద్యం షాపుల యజమానులు అందిస్తున్న తోడ్పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శప్రాయయంగా మారనుంది.

## మద్దులపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా ప్రశాంత్

**కామేపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



మద్దులపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా విద్యావంతుడైన ఆదివాసి గిరిజన యువకుడు పడిగ ప్రశాంత్ నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆశీస్సులతో ప్రశాం త్ బరిలో నిలిచాడు.గ్రామ కాంగ్రెస్ పార్టీ సహకారంతో ప్రశాంత్ బరిలో నిలి చారు.

## కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**నడిగూడెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**

అనంతగిరి గ్రామపంచాయతీ , కోదాడ మండలం గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను మంగళవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. కేంద్రాల్లో సాయంత్రం ఐదు గంటల తర్వాత నామినేషన్ వేసేందుకు అభ్యర్థులు ఉంటే టోకెన్లు జారీ చేయాలన్నారు. అ నామినేషన్లు ఆన్లైన్ చేసే విధానాన్ని పరిశీలించారు. తప్పులు చోటు చేసుకోకుండా టీ పోల్ యాప్ లో నామినేషన్ల వివరాలను నమోదు చేయాలన్నారు.

# నామినేషన్‌లోనే మోసం.. నిజాయితీ సేవ ఎట్లా..?

### భద్రాచలం అభివృద్ధికి కూటమి" కొత్త ఎజెండా

**భద్రాచలం ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న వేళ.. నామినేషన్ దశలోనే అవకతవకలు, తప్పుడు ప్రకటనల ఆరోపణలు ఎన్నికల సమరభూమిని మరో స్థాయికి తీసుకెళ్లాయి. పదవుల కోసం ఏ రకమైన మాయాజాలానికైనా వెనుకాడని రాజకీయాలకు చెక్ పెట్టే ప్రయత్నమే తమ కూటమి లక్ష్యమని సిపిఎం-బిఆర్ఎస్-జిడిపి కూటమి నాయకులు బహిరంగంగా సవాలు విసిరారు.

మంగళవారం అన్నమయ్య హోటల్ వద్ద జరిగిన కూటమి ఉమ్మడి సమావేశం.. అసలు ఎన్నికల నాడే. సభలో ప్రతి నాయకుడూ కాంగ్రెస్‌పై ఫైర్ జరిపి, తమ అభ్యర్థి మానే రామకృష్ణనే అభివృద్ధి అనే అక్షరం నేర్పగల వ్యక్తిగా ప్రజల ముందు నిలబెట్టారు.

### మోసం చేసే వారికి ప్రజలు బుద్ధి చెపుతారు" : బండారు రవికుమార్

నిజాయితీ అనే పదానికి భద్రాచలం చిరునామా కావాలని, తప్పుడు సమాచారంతో నామినేషన్ వేయువారు ప్రజా సేవ గురించి మాట్లాడటమే ప్రజల అవమానం అని సిపిఎం రాష్ట్ర నాయకుడు బండారు రవికుమార్ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్‌పై విరుచుకుపడుతూ రెండేళ్ల పాలనలో ఖనిజ దోపిడీ తప్ప భద్రాచలం అభివృద్ధి లేదు"అన్నారు. మతోన్మాద రాజకీయాలతో చేతులు కలిపే పార్టీలకు ఇక్కడ భవిష్యత్తు లేదని హెచ్చరించారు.

### నిస్వార్థ సేవకులే మా అభ్యర్థులు" రావులపల్లి రాంప్రసాద్

నామినేషన్ అవకతవకలను బయటపెట్టినందుకు తాము తప్పు చేశామా? అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్‌ను పదే పదే ఇరుకునపెట్టారు.

ఐదేళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం"అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టార్గెట్ స్పష్టంగా ఉంది 20 వార్డులు + సర్పంచ్ = కూటమి పాలన అని అన్నారు. భద్రాచల గ్రామపంచాయతీలో కూటమి జెండా ఎగరడం ఖాయమని నిస్వార్థపరున్ని పంచాయితీ అధ్యక్షుడిగా ఎన్నుకోవడానికి ప్రజలు మానసిక సిద్ధపడ్డారని అన్నారు. నైట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులు ప్రతి ఒక్కరూ నిత్యం ప్రజా సేవలో ప్రజల మధ్య అనేకమై ఉండేవారేనని అన్నారు.

ప్రజాసేవకే నా శక్తి" అభ్యర్థి మానే రామకృష్ణ ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చిన తన ప్రయాణం ప్రజా సేవ కోసం మాత్రమేనని పేర్కొన్నారు. మౌలిక వసతులు, కరకట్ట పునర్నిర్మాణం, పారదర్శక నిధుల వినియోగం.. మూడు ప్రధాన హామీలు స్పష్టంగా చెప్పారు."ఓటు ముందు అభ్యర్థుల చరిత్రను పరిశీలించండి"అంటూ ఓటర్లలో బాధ్యతను రగిలించారు."అవినీతి కాంగ్రెస్‌కు చెక్ ఇదే" జిడిపి కన్వీనర్ గుండి శరత్‌కాంగ్రెస్ పాలనను"దందాల యుగం"గా అభివర్ణిస్తూ ఇసుక కూడా దొరకని స్థితిఅభివృద్ధి జీరోఅని ఆరోపించారు."అవినీతి లేని అభ్యర్థులకు అవకాశం ఇవ్వడం ప్రజల బాధ్యత" అని స్పష్టం చేశారు.



## సీఎం రేవంత్‌ను కలసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

### ఇల్లందు కీలక సమస్యలపై వినతిపత్రం

### గుమ్మడి నరసయ్యకి సిఎం సానుకూల స్పందన

**ఇల్లందు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మంగళవారం పాల్వంచ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను వివరించే వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రజల తరఫున ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. నరసయ్య సమర్పించిన డిమాండ్లలో ఇల్లందు పోడు రైతులకు భూపట్టాలు ఇవ్వడం, కొమరారం, బోడు ప్రాంతాలను ప్రత్యేక మండలాలుగా ఏర్పాటు చేయడం, ఇల్లందుకు రెవెన్యూ డివిజన్ హోదా కల్పించడం, సీతారామ ప్రాజెక్టు జలాలను ఇల్లందుతో పాటు మహబూబాబాద్ నియోజకవర్గానికి కూడా అందేలా చర్యలు తీసుకోవడం ముఖ్య అంశాలుగా నిలిచాయి. వినతిపత్రాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నరసయ్య లేవనెత్తిన సమస్యలను పరిశీలించి సానుకూల చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని నరసయ్య తెలిపారు. ప్రస్తావించిన ప్రతి అంశం న్యాయమైనదే. ప్రభుత్వం వాటిని పరిగణనలోకి తీసుకుంటుందిఅని సీఎం స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు.

# బొగ్గు మైనింగ్ వ్యర్థాల నుంచి కీలక ఖనిజాల వెలికితీత

### మణుగూరు దుర్గంగుట్ట బ్లాకులో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్

### కీలక ఖనిజ స్వయం సమృద్ధిలో గొప్ప ముందుడుగు

### సీఎస్ఐఆర్ఐఎంఎంటీతో సింగరేణి సంయుక్త అన్వేషణ

### సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో కీలక ఒప్పందం

### స్వదేశీ సాంకేతికతో వ్యర్థాల నుంచి విలువైన ఖనిజాల వెలికితీత

### ఐఎంఎంటీ డైరెక్టర్ డాక్టర్ రామనుజ నారాయణ్

**కొత్తగూడెం, డిసెంబరు 2 ప్రభాతవార్త:**



సింగరేణి ప్రాంతాల్లో షేల్, మట్టి, సాండ్‌స్టోన్, గ్రానైట్ రాళ్లు, బొగ్గు ఫ్లై యాష్, బాటమ్ యాష్ లలో నిక్షిప్తమై ఉన్న కీలక ఖనిజాలను వెలికితీయనున్నారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న బొగ్గు మైనింగ్ వ్యర్థాల నుంచి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, ఇతర కీలక ఖనిజాలను అన్వేషించి వాటిని వెలికి తీసేందుకు ప్రముఖ పరిశోధన సంస్థ సీఎస్ఐఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్ఐఎంఎంటీ) తో సంయుక్త భాగస్వామ్యంలో పని చేసేందుకు సింగరేణి కాలరీస్ కీలక ఒప్పందం చేసుకుంది. మంగళవారం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో ఈ ప్రాజెక్టును లాంఛనంగా ప్రారంభించేందుకు అనుగుణంగా ఇరుపక్షాలు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. కీలక ఖనిజ రంగంలో పరస్పర సహకారం కోసం ఈ ఏడాది జూన్ లో తొలుత ఒక అవగాహన కుదుర్చుకున్నామని, తాజా ఒప్పందంతో ఈ ప్రాజెక్టు ప్రారంభానికి బలమైన ముందడుగు పడిందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్. బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతంలోని ఓపెన్ కాస్టు గనుల్లో, ఎస్టీపీపీ నుంచి వెలువడుతున్న ఫ్లైయాష్, బాటమ్ యాష్లో, ఇక్కడి గుట్టల్లో కీలక ఖనిజాల ఉనికిని ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు.

సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులలో కొన్నింటిలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించబడిందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి సందర్భంగా విడుదల అయ్యే ఫ్లై యాష్ లో కూడా వీటిని కనుగొనడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే మణుగూరుకు సమీపంలోని దుర్గం గుట్ట బ్లాకులో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు శాంపిల్స్ ద్వారా నిర్ధారించారని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో 14 రకాల ఖనిజాల ఉనికి కనుగొనబడిందని, వీటిలో లాంథనం, సీరియమ్, ప్రసియోడీమియం వంటి 6 రకాల లైట్ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, అలాగే ఇట్రియం, స్కాండియం, డిస్ప్రోజియం వంటి 8 రకాల హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని కనుగొన్నామని, వీటిపై ఇంకా సంపూర్ణ పరిశీలన, విశ్లేషణ, లాభదాయకత శాతాన్ని బట్టి ఉత్పత్తి ప్రక్రియ వంటి అంశాలను ఐఎంఎంటి సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎంఎంటీ డైరెక్టర్ డాక్టర్ రామానుజ నారాయణ్ మాట్లాడుతూ.. పారిశ్రామిక వ్యర్థాల నుండి క్రిటికల్ మినరల్స్ వెలికితీత, స్వదేశీ సాంకేతిక పద్ధతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమన్నారు. భారతదేశంలో గ్రీన్ టెక్నాలజీ కి అవసరమైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, క్రిటికల్ మిన రల్స్ భద్రత దిశగా ఇది గొప్ప ముందడుగు అన్నారు. ఇది లాభదాయకంగా ఖనిజాల వెలికి తీత అవకాశాలకు బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పంద పత్రాలపై సి ఎస్ ఐ ఆర్ ఐఎంఎంటి చీఫ్ సైంటిస్ట్ మరియు హైడ్రో అండ్ ఎలక్ట్రో మెటలర్జీ శాఖ హెడ్ డాక్టర్ కాళీ సంజయ్, సింగరేణి సంస్థ నుండి కార్యక్రమంలో డైరెక్టర్(పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు సంతకాలు చేశారు. ఈడీ ఎస్టీపీపీ చిరంజీవి, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జనరల్ మేనేజర్ ఎక్స్ప్లోరేషన్ బి.శ్రీనివాస్, జీఎం చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మంగళవారం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధానార్చకుడు కోటి రామ స్వరూప్ ఆచార్యులు ... శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్య ధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరింపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.